ప్రతిపక్ష సభ్యులు బిల్లుకు తెచ్చిన సవరణలన్నీ వీగిపోయినవి బిల్లుపెద్దన్న రెవిన్యూ మంత్రి శ్రీ కేశవ వెంకట్ ఇట్లా సమాధానం చెప్పారు "అందరూ సుఖపడేట్టు సంపదను పంచిపెడ్డామన్నారే కానీ, దారిద్ర్యాన్ని పంచిపెట్టడం ప్రాణపదిక సూత్రం కాదు సభ్యులందరి ఆలోచనే నా కావలసిన బిల్లును వ్యతిరేకించడం దేశంలో ప్రతిగతులు కాసుపడాలంటే ఇంకా చాలా నీటిపారుదల సౌకర్యాల నిర్మాణాలను నిర్మించడం అవసరం అటువంటి పనులకు కొత్త పన్నులద్వారా డబ్బును సమకూర్చాలి ఇది ప్రత్యక్ష పన్నుకనక దీనివల్ల పేదవాళ్ళకు అంత ఇబ్బంది కలుగదు"

బిల్లును శ్రీయుతులు పి. సుందరయ్య, బి. శ్రీరాములు మూర్తి, బావిలాల గోపాలకృష్ణయ్య గారలు వ్యతిరేకించారు

పేద రైతులకు పన్నులభారం తగించడమే ప్రతిపక్ష సభ్యులు తెచ్చిన సవరణల ఉద్దేశమని శ్రీ సుందరయ్య అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు పరిశీలన

గోదావరినదికి పోచంపాడు ప్రాజెక్టు నిర్మించే పథకం పరిశీలన ప్రారంభమైందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి చెప్పారు.

ఇర్కంపల్లి ప్రాజెక్టు పరిశీలన పని తరువాత జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇర్కంపల్లి ప్రాజెక్టు ప్రధానంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే ప్రాజెక్టు అయినా వ్యవసాయానికి నీళ్లు వస్తాయి చేయించేందుకు వీలుగా ఈ ప్రాజెక్టులో భాగంగా ఇర్కంపల్లివద్ద గోదావరికి అడ్డకట్టను నిర్మించే ఏర్పాట్లు జరుగుతున్నవి కూడా ముఖ్యమంత్రి అన్నారు. ఇవన్నీ చాలా డబ్బు ఖర్చయ్యే పెద్దప్రాజెక్టులు కనుక అన్నింటినీ ఒకేసారి జరిపించడం వీలు కాదని ముఖ్యమంత్రి వివరించారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసినదిగా సిఫార్సు చేయడానికి వీలుగా ఇర్కంపల్లి ప్రాజెక్టు పరిశీలన పని త్వరలో ప్రారంభమవుతుందని నీటిపారుదల సహకార్యాఖ మంత్రి బదులు విద్యాశాఖమంత్రి చెప్పారు

పొగాకు ఎగుమతి సౌకర్యాల మండలి

పొగాకు ఎగుమతి సౌకర్యాల వ్యవస్థ కోరం చూచేందుకు ఎగుమతుల మండలి ఒకదానిని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్నిరకాల పొగాకు ఎగుమతి సౌకర్యాలను ఈ మండలి ఏర్పాటు చేస్తుందని ఒక ప్రశ్నకు సమాధానంగా వ్యవసాయశాఖ మంత్రి చెప్పారు. యీ మండలిలో కాస్త్రీ వ్యవసాయశాఖ డైరెక్టరు సభ్యుడు కాగలరు ప్రయోజనాలకు సమాధానం అయిన చూస్తూంటారు. వ్యవసాయ మంత్రి ఇంకా ఇట్లా చెప్పారు "మీరసరాయిలా, ఉల్లిపాయల వంటి వాటికి ఇంకా ఎక్కువ ఎగుమతి కోటాలు నిర్ణయించవలసినదిగా భారత ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఇప్పటిదాకా అమలులో ఉన్న పద్ధతి ప్రకారం/ ముడి పొగాకు, బీడీపాయి, కలకత్తావంటి రేవు పట్టణాలకు పైన వివరించిన వాణిజ్య పంటల ఎగుమతి కోటాలను నిర్ణయిస్తారు. ఇటువంటి పద్ధతివల్ల ఈ పంటల మిగులు రాష్ట్రాలకు నష్టం"

"ఖైదీల ఉత్సవం"

హైదరాబాదు నవంబరు 16 ఉత్తర ప్రదేశ్‌లో పోలీసులు ఉద్యమాన్ని నిలిపి వేసినా కూడా, పోలీసు సత్యాగ్రహాలను ఇంకెవరకూ కదలిపెట్టకుండుకు ఆక్షేపణగా పోలీసు నిషేధం ఇవాళ్ళ నగరంలో "ఖైదీల ఉత్సవం" జరిపింది.

పొయంకొలం బహిరంగసభ జరిగింది. ఉత్తర ప్రదేశ్‌లో పోలీసులు ఉద్యమాన్ని నిరసించి కొందరు కెలలయినా ఖైదీలను ఇంకెవరకూ కదలిపెట్టనందుకు ఆక్షేపిస్తూ ప్రసంగాలు జరిగినవి సత్యాగ్రహులందరినీ కదలిపెట్టవలసినదిగా ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు కాపలాలంఘన నేరానికి ఎవరికీ-ఆరు నెలలకంటే ఎక్కువ శిక్ష విధించరాదని ఆశిస్తున్నామన్నారు

"ఆందోళన వద్దు"

'ఉస్మానియా' విద్యార్థులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 16: ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని నియామకంపట్ల అనవసరంగా కలతరపడకుండా, ఆ విశ్వవిద్యాలయం వ్యవహారాలకు చక్కబరచడంలో సహకరించవలసినదిగా విద్యార్థులకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ్ల విజ్ఞప్తిచేశారు.

దేశంలో ఇతర విశ్వవిద్యాలయాల స్థాయికి ఉస్మానియా విశ్వవిద్యాలయం కూడా అభివృద్ధి చెందడానికి అవసరమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నిబంధనావళిని సవరిస్తామని విద్యార్థులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఇవాళ సాయంకాలం కాసేపు సభా భవనంలోని ముఖ్యమంత్రి గదిలో ముఖ్యమంత్రిని విద్యార్థుల కాయకారవర్గం కలుసుకున్నది వారితో మాట్లాడిన తర్వాత ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేశారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం నిబంధనావళికి సవరణలు సూచించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉన్నతాధికార సంఘాన్ని వచ్చే మార్చిలోగా నివేదిక సమర్పించవలసినదిగా కోరుతున్నామని కూడా ముఖ్యమంత్రి వివరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సవరణ బిల్లు పరిశీలనకు అవసరమైతే శాసనసభను ప్రత్యేకంగా సమావేశపరచడానికైనా ప్రభుత్వం సిద్ధమేనని ముఖ్య మంత్రి వివరించారు.

హైదరాబాదు, నిజాం కళాశాల విద్యార్థులూ, ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులూ ఇవాళ్ళ కూడా తరగతులకు హాజరుకాలేదు ఈ సమ్మె ప్రారంభమై ఇవాళికి అయిదురోజులు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా శ్రీ డి. ఎస్ రెడ్డిని నియమించినందుకు ఆక్షేపణగా విద్యార్థులు సమ్మె చేస్తున్న సంగతి పాఠకులకు తెలిసినదే.

విద్యార్థుల ముఖ్యమంత్రిని కలుసుకోకముందు శ్రీ వల్లూరు బసవరాజు నివాసంలో తెలంగాణా ప్రతినిధులైన మంత్రులను కలుసుకుని రెండుగంటల సేపు మాట్లాడారు.

తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తులలో ఒకరిని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా నియమించాలన్న తమకోరికను బలపరచవలసినదిగా కోరుతూ ప్రణాళికలశాఖ మంత్రి నివాసంముందు విద్యార్థులు నేటిమధ్యాహ్నం ప్రదర్శనలు జరిపారు.

తమ జాయకులతో మంత్రి ప్రసంగించేదాకా-ప్రసంగిస్తున్నంతసేపూ-దాదాపు 4 గంటన్నర ఎండలో సంచునిలబడ్డారు విద్యార్థుల జాయకులతో మంత్రి మాట్లాడినవరకువరకు ప్రశాంతంగా విద్యార్థులు వెళ్ళిపోయినారు

ముఖ్యమంత్రి తన ప్రకటనను మొదట విద్యార్థులకు చదివి వినిపించి-ఆతరువాత పత్రికల ప్రతినిధులకు ఇచ్చారు

అటుతరువాత విద్యార్థుల కార్యాచరణ సంఘం సమావేశమై సమ్మెను విరమించవలసినదిగా ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది తమ కోరిక నెరవేరేదాకా సమ్మెను కొనసాగించాలనీ, కొందరు విద్యార్థులు "ప్రాయోపవేశం" చెయ్యాలనీ కూడా సమావేశంలో నిర్ణయించారు.

గుంటూరు జిల్లా కిసాన్ సమ్మేళన మహాసభలు

తెనాలి నవంబరు 14 తెనాలి రేపల్లె తాలూకాల రైతు ప్రతినిధులు నిన్న శ్రీ గోవాడ పరధామయ్య అధ్యక్షతన సమావేశమైనారు శ్రీ కె నాగేశ్వరరావు సమావేశలక్ష్యాలు వివరించారు భూ సంస్కరణలు కరవేగంలో జరుగుతున్న ఈ పరిస్థితిలో రైతులు సముచితనిర్ణయానికి రావలసివున్నదన్నారు శ్రీ పనికళ్ల వెంకటసుబ్బయ్య సూచనపై రేపల్లెలో జిల్లా కిసాన్ సమ్మేళన మహాసభలు యీనెల 30 న జరపాలని తీర్మానిస్తూ ఆహ్వానసంఘం ఏర్పాటు చేశారు

అధ్యక్షులు - శ్రీ పరుచూరి బలరామయ్య, కార్యదర్శి మైనేని వెంకటరంగారావు, కోశాధికారి - యడ్లపాటి వెంకటరావు, సభ్యులు - కెట్టి నాగేశ్వరరావు పట్టిపాటి వెంకటేశ్వరరావు, ముప్పాల వేనిమాణిక్యాలరావు కందిమళ్ళ బుచ్చయ్య, కూసాని పరదయ్య, ఆళ్ల వెంకటసుబ్బయ్య యిరుకులపాటి గోవిందరావు, గుట్టపల్లి వెంకటసుబ్బారావు మండ్రు చెన్నకేశవులు, పసల రాఘవయ్యగారలు.

వాణిజ్య పంటలపై క్రొత్తపన్నులు వద్దు

నెల్లూరు నవంబరు 13 వాణిజ్యపు పంటలపై అదనపుపన్నులు విధించడం వల్ల ముఖ్యంగా చిన్న రైతులు చాలా నష్టపడగలరని, దీనిని విధించరాదని, తప్పనిసరి అయితే కొంత పరిమితిని నిర్ణయించి ఆపైన భూములున్న వారిపై మాత్రమే ఈ క్రొత్తపన్నులు విధించాలని శ్రీ రావిపాటి మహానంద సూచిస్తున్నారు. అదే మెట్టరైతులు వ్యవసాయం గిట్టుబాటుగాక నష్టపడుతూ అప్పుల పాలవుతున్నారని, పెగా దళారీల మూలంతా చాలానష్టం కలుగుతోందని, శ్రీ మహానంద తెలుపుతున్నారు.

గుడివాడ తాలూకా కాంగ్రెసు ఎన్నికలు

గుడివాడ, నవంబర్ 16 గుడివాడ తాలూకా మండలి కాంగ్రెసు ఎన్నికలలో రెండు మండలాలలో మాత్రమే పోటీ వున్నది గుడివాడ తదితర మండలాలలో పోటీలేకుండానే కాంగ్రెసు పక్షీయులు ఎన్నికైనారు పోటీలేకుండా ఎన్నికైనవారి వివరాలు:

గుడివాడ మండలం - శ్రీయుతులు ఆనందదాసు సత్యనారాయణ, మూకల నాగేశ్వరరావు ఆనందాసు లక్ష్మీపతి మూళ్ళు, కొలంకాయల గంగాధరరావు, ఘంటా కృష్ణమూర్తి కొణతం జానకిరామస్వామి పల్లగుళ్ళ సీతారాయయ్య, లొప్పల అర్జునరావు, కల్యాణపు నాగభూషణం లొప్పల కోటిశాస్త్రి, కిలగోపం శింహాద్రి, మూర్చల పరపయ్య, కావుల పాటి చెన్నయ్య, పసలపూడి నాగభూషణం, మూలు పేరయ్య, కాట్రగట్ట సత్యనారాయణరావు, అడుసుమిల్లి గోపాలకృష్ణమూర్తి, అడుసుమిల్లి వెంకి సుబ్రహ్మణ్యం (గుడ్లకలేరు మండలము:- అడుసుమిల్లి రామారావు చావరాల వెంకటేశ్వరరావు, పురిటిపాటి సూర్యప్రకాశరెడ్డి, పురిటిపాటి సత్యనారాయణమూర్తిరెడ్డి,పామిరెడ్డివెంకటరెడ్డి పామిరెడ్డివెంకటసుబ్బారావురెడ్డి బోర్బా వెంకటేశ్వరరావు, తూము వెంకటసుబ్బారావు బోర్బా ఆదినారాయణమూర్తి తూము వెంకటేశ్వరరావు బద్దెపము అనురూరెడ్డి వంగా రామారావు, మెరుగుపూల వెంకట్రకృష్ణయ్య దగుమల్లి వెంకటేశ్వర్లు, ఘంటా చినసీతారామయ్య గారలు.

అంగలూరు మండలం: శ్రీయుతులు ఇంటి పోలమన్, తటవర్తి సత్యనారాయణ లింగం వెంకటసుబ్బయ్య మెరుగు మూల పటుంబరావు పాయన అంకేశ్వదయ్య, నుంజల పుసుపోత్తిం, మూని కొండ రామయ్య మూనికొండ రామారావు, చెలపాని జాగభూషణం, చెలపాని వెంకటేశ్వరరావు, చెలపాని జాగభూషణం, పర్వతనేని వెంకటసుబ్బారావు, వీరమాచనేని కోటేశ్వరరావు నీ వి మోహనరావు గారలు

వెంట్రప్రగడమండలం శ్రీయుతులు వంగా వెంకటేశ్వరరావు సంక్రాంతి సత్యనారాయణ, కొలకలేని శ్రీనివాసరావు కలపాల్ల సత్యనారాయణ సుమ్మడి జగన్మోహనరావు, సుమ్మడి వీరయ్య, కొక్కలపూడి సుబ్బారావు పాలడుగు సుబ్బారావు, పల్లపు రెడ్డి రామకృష్ణారెడ్డి మలిరెడ్డి శ్రీశైలరెడ్డి కొండపల్లి కృష్ణారెడ్డి తిండి రాఘవరెడ్డి, గాదిరెడ్డి సీతారామరెడ్డి మలిరెడ్డి జాగభూషణరెడ్డి మలిరెడ్డి రాఘవరెడ్డి తండ్రి ఆదినారాయణరెడ్డి, మలిరెడ్డి పరశురామరెడ్డి గారలు

యలమర్రు మండలం శ్రీయుతులు బొండా సూర్యనారాయణ కొక్కర్ల పరశింహారావు ఖగా సుబ్బారావు త్రిపురనేని వెంకట చలపతిరావు కొల్లి చిట్టియ్య, చెరుకూరి వెంకటసుబ్బయ్య చెరుకూరి వెంకట పూర్ణశర్మ ప్రభాదరావు మండపాక వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు మండపాక వెంకట కృష్ణయ్య, పొట్లూరి లక్ష్మణరావు కుదరవల్లి వెంకటరత్నం, ఎదిగళ్ళ వెంకటేశ్వరరావు చెలపాని వెంకటేశ్వరరావు' చెరుకూరి మధు సూధనరావు, కొండాలి అన్నపూర్ణమ్మ, కొట్లూరి భ్రమరాంబాయల గారలు

నందివాడ మండలం శ్రీయుతులు చెరుకూరి పరపయ్య, పూనూరు కృష్ణారెడ్డి, బాదరవాడ పోమరాజు, వంగపాటి పరశురామరెడ్డి మర్రివాడ రామిరెడ్డి, ఆటూరి వీరరాఘవ వెంకట శీతారామబ్రహ్మం, వంగా సూర్యనారాయణ, కొప్పల్లి బ్రహ్మరాజా అనుమమిల్లి పూర్ణకుటుంబరావు మలిరెడ్డి సత్యనారాయరెడ్డి తండ్రి వీర స్వామిరెడ్డి తప్పిటి బసవయ్య కూనూరు వెంకటరామరెడ్డి, కొండుల్లి మాధవదాసురెడ్డి నీళ్ళపల్లి వెంకటరాము కృష్ణారావు, పోప్పల జగపతిరావు, పొప్పల పున్నయ్య తండ్రి రత్తిం, పొప్పల గోపాల కృష్ణారావు గారలు,

పామర్రు మండలం:—శ్రీయుతులు నిమ్మగడ్డ శివరామ బ్రహ్మేశ్వరరావు పొమ్మారెడ్డి పరసారెడ్డి తిమ్మసుబ్బారెడ్డి పప్పారామారావు పొమ్మారెడ్డి అర్జునారెడ్డి కొల్లిబుచ్చిరెడ్డి పొమ్మారెడ్డి కోటిరెడ్డి పందిపాటి వెంకటరెడ్డి ఎలమంచిలి రామకోటయ్య వల్లభనేని కృష్ణబ్రహ్మం తుమ్మల వెంకటకృష్ణయ్య వల్లభనేని వెంకటరత్నం గారలు

గుడివాడ తూర్పుమండలం:—శ్రీయుతులు పూలవెంకటసుబ్బారావు నాగిశెట్టిపరశింహారావు శిష్టాశీతారామశాస్త్రి, బూరగడ్డ వెంకటేశ్వరరావు శిష్ట జానకిరామశాస్త్రి, జి సుమేర్ మల్, పరిపిల్లి రాములు, యిడిరిశెట్టి కొప్పరరావు, తుమ్మల అప్పలస్వామి, వాడపల్లి జాగపమూరి, విస్సంపెట్టి శేషరావు, అంబెచిట్టి కోటిలింగం, కటూరిసత్యనారాయణరావు, మునుమూరి కస్తూరిదేవి, మూడెడ్ల రామారావు, కోలాచి దేవయ్య, బోయిన పూర్ణచంద్రరావు, అకుల జాగభూషణం, రంగూన్ అబ్దుల్ రజాక్, వేంద్రపు కోటేశ్వరరావు గారలు

గుడివాడ 1 పడమరమండలం:—శ్రీయుతులు గొరిపర్తి బసవశాస్త్రుల్లు చిత్తజల్లు జనార్దనరావు, కొరంశెట్టి సుబ్రహ్మణ్యం కటూరి వెంకటేశ్వరరావు, పర్వతనేని జగన్మోహనరావు, మహమ్మద్ అబ్బాస్ కొమూరి సూర్యనారాయణ శేరు పంజీపయ్య మున్నలూరి వెంకట పరసింహం బ్రహ్మానందం ప్రతివాదిభయంకరం రంగాచార్యులు గారలు

నుడివాడ 2 పడమరమండలం:—శ్రీయుతులు కాయక వేణుగోపాలరావు, మునూరి భాస్కరరావు త్రిపర్తి సూర్యప్రకాశరావు షేక్ దావూద్, కొక్క వెంకటరత్నం, కొడాలి వెంకట సుబ్బారావు కొడాలి వెంకట నారాయణరావు, కొడాలి మధుసూదనరావు గారలు

పెని తాలూకా మండలిలో ఘంటశాల, కాజ, లంకపల్లి, కోడూరు, పెదపారుపల్లి, జాగాయిలంక అవనిగడ్డ, పెడసనగల్లు కూపిదేవి చల్లపల్లి పెదపోలు, ప్రాగోలు మివాకోమండలాలలో పోటీలేకుండా ఎన్నికలు జరిగినవని ఎన్నికోద్యోగి శ్రీ అలపాటి లక్ష్మయ్య చెప్పారు. (స్వ వి)

డాక్టరు మోడీ

అమెరికాలో సత్కారం

తిరుపతి, నవంబరు, 17 ప్రసిద్ధ నేత్ర చికిత్స వైద్యుడు డాక్టరు ఎమ్ సి మోడీ అమెరికాలోని లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ బంగారు పతకాన్ని బహూకరించిందని వార్త వచ్చింది డాక్టరు మోడీ ప్రస్తుతం నికోలలో పర్యటిస్తున్నారు అంధులకు ఆయన చేసిన సేవకును ప్రశంసిస్తూ అమెరికా సంస్థ ఈ విధంగా సత్కరించింది పోయిట్ రస్యాలోకూడా డాక్టరు మోడీ కంటి పారలకు శస్త్ర చికిత్స చేశారు ఆయన శస్త్ర చికిత్స పద్ధతిని అక్కడి ప్రజలు మెచ్చుకున్నారు.

నరసాపురం హిందీ ప్రేమీ మండలి వార్షికోత్సవం

నరసాపురం, నవంబరు 14: శ్రీ పోతూరి సూర్యనారాయణ హిందీ ప్రేమీ మండలి తృతీయ వార్షికోత్సవం ఇటీవల ఉన్నతపాఠశాల భవనంలో జరిగింది

సభకు అసిస్టెంట్ కలెక్టరు శ్రీ ఎస్ కె సింగ్ అధ్యక్షత వహించారు మండలి కార్యదర్శి శ్రీ పి సుబ్బారావు వార్షిక నివేదిక సమర్పించారు. సభాధ్యక్షుడు హిందీభాష ప్రాముఖ్యాన్ని వివరించి ప్రతివారు అభ్యాసం చేసుకోవాలని సలహా చెప్పారు. శ్రీయుతులు జి మాణిక్యంసుప్త, కృష్ణమూర్తి చిరంజీవి పి రంగారావుకూడా మాట్లాడారు

వివిధ హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శ్రీ సింగ్ బహుమతులు పంచిపెట్టారు శ్రీ ఆర్ భాస్కర రామమూర్తి వందనసమర్పణం చేశారు (స్వ వి)

జుత్తాడ గ్రామీణులచే పాఠశాల భవన నిర్మాణం

బాలిమెరక జుత్తాడ నవంబరు 14 సమాజాభివృద్ధి కాళోద్యోగుల ఆధ్వర్యాన గ్రామీణులు స్వయంకృషితో నిర్మించుకున్న పాఠశాల భవనానికి గ్రంథాలయానికి జిల్లా కలెక్టరు భార్య శ్రీమతి శాంతికుమార్ ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

ఉత్సవానికి కేంద్ర సమాజాభివృద్ధి కేంద్రం అధికారి శ్రీ ఎస్ జనార్దనరావు, హరిజన సంక్షేమ కాళోద్యోగి శ్రీ పి అప్పారావు తదితర ఉద్యోగులూ, మూడు వేలమంది గ్రామీణులు హాజరయ్యారు. యువజన సంఘం తరపున శ్రీ డి. సత్యనారాయణ కలెక్టరు దంపతులకు స్వాగతం చెప్పారు శ్రీ సవ్యాంధ్ర కళాసమితి వారు బుర్రకథ చెప్పారు.

తదుపరి శ్రీ కామన్, ఆయన భార్య మహిళా మండలి కార్యాలయాన్ని సందర్శించారు అక్కడి జరుగుతున్న కృషిని మాచి శ్రీ కామన్ సంతృప్తి ప్రకటించారు

పాలేరు ఫిర్కా విశ్వకర్మ సంఘం

కుమ్మామెట్టు, నవంబరు 14 పాలేరు ఫిర్కాలోని 18 గ్రామాల విశ్వకర్మ కులసులు ఇటీవల పాలేరులో సమావేశమై తమకోసంఘాన్ని ఏర్పాటు చేసుకొని, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

సమావేశానికి అఖిల హైదరాబాదు విశ్వకర్మ మహాసభ జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ కోటగి అనంతరామయ్య కార్యవర్గ సభ్యుడు శ్రీ మి. రామబ్రహ్మం హాజరయ్యారు ఫిర్కా విశ్వకర్మ సంఘ కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు శ్రీయుతులు ఎస్ రామయ్య (అధ్యక్షుడు), ఎస్ బ్రహ్మచారి (ఉపాధ్యక్షుడు), ఎ. బ్రహ్మచారి (కార్యదర్శి), డి. సుత్తిలింగాచార్యులు, ఎస్ వైత్రం పి వెంకటనారాయణ (సహాయ కార్యదర్శులు), పి వెంటయాచారి (కోశాధికారి) ఎస్ మటయాచారి (సహాయకోశాధికారి), మరో 10 మంది కార్యవర్గ సభ్యులు

ఫిర్కా విశ్వకర్మ సంఘాన్ని అఖిల హైదరాబాదు విశ్వకర్మ మహాసభకు అనుబంధ సంస్థగా రూపొందించారు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి జాటక ప్రదర్శనంతో కార్యక్రమం పరిసమాప్తమైంది

శ్రీశైలంలో తపాలా సౌకర్యాలు

కర్నూలు, నవంబరు 14: శ్రీశైలం క్షేత్రంలో తపాలా కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు దేవాలయం సమస్తాలలో ఒకరిని ఆ తపాలా కార్యాలయంలో ఉద్యోగిగా నియమించారు శ్రీశైలం క్షేత్రానికి వచ్చే యాత్రికులకు ఈ తపాలాకార్యాలయం చాలా సౌకర్యంగా ఉంటుంది

అధికోత్పత్తి, సక్రమ పంపిణీ

ఆహార సమస్యా పరిష్కారానికి కాంగ్రెస్ కార్యవర్గం సూచన

న్యూఢిల్లీ, నవంబరు 17 ఆహారధాన్యాల లోటులో సుమారు పదోవంతు మాత్రమే దిగుమతి చేసికొనడం సాధ్యమనీ, తక్కిన లోటును అధికోత్పత్తి, సక్రమ పంపిణీల ద్వారానూ, ఆహారపదార్థాలను దుబారా చేయకపోవడం ద్వారానూ భర్తీ చేసుకోవలసిఉన్నదనీ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది ఈ కార్యక్రమాన్ని తక్షణమే అమలు చేయవలసిందని దేశ ప్రజలకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

ఈ తీర్మానంలో ఇంకా యిలా పేర్కొన్నారు "ప్రభుత్వంపద ప్రస్తుతం తగినంతగా ఆహార ధాన్యాల నిలవలు ఉన్నాయనీ, వీటిని జాగ్రత్తగా ఉపయోగిస్తే కొన్ని నెలలపాటు పరిస్థితి సాయనీ కార్యవర్గానికి తెలియజేశారు. ఆహార పరిస్థితిని గురించి మరికొంతకాలం వరకూ ఆందోళన పడవలసిన అవసరంలేదు కాని 1958 లో ఎలాంటి చిక్కులేకుండా ఉండేందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు కొన్ని చర్యలు తీసికోవాలి ఆహార ధాన్యాల ధరలను సమంజసమైన ప్రమాణంలో ఉంచాలి"

ఈ తీర్మానాన్ని ఆమోదించడానికి ముందు ఆహార, ఆర్థిక పరిస్థితులపై చర్చ జరిపారు. ఆర్థిక పరిస్థితిని గురించి శ్రీ కృష్ణమాచారి, ఆహార పరిస్థితిని శ్రీ కైన వివరించారు

కార్యవర తీర్మానంలో అశోక్ మెహతా సంఘాన్ని కూడా ప్రస్తావించారు ఈ సంఘ నివేదిక ఆహార సమస్యా పరిష్కారానికి తన విధానాన్ని సూచిస్తుందనీ ఆ శిస్తు జాబ్జ మన్నారు ప్రస్తుత పరిస్థితి పరిష్కారానికి గాను సత్వరమే స్వల్ప, దీర్ఘకాల చర్యలను తీసుకోవలసి ఉందన్నారు

స్వల్పవ్యవధి కార్యక్రమంలో ఈ క్రింది విషయాలను పేర్కొన్నారు (1) ఆహారపదార్థాలను దుబారాగా ఖర్చుచేయకూడదు వీటిని జాగ్రత్తగా నిల్వఉంచాలి ఈవిషయంలో ముఖ్యంగా హోటళ్లు, కొన్ని సంస్థలు జాగ్రత్తగా వ్యవహరించాలి వింధులు, ఉపాహారాలు మొదలైనవాటికి అతిథులను పరిమితం చేయాలి (2) గోధుమ ఉదయోగించే ప్రాంతాలలో బియ్యం వాడకాన్ని చాలవరకూ పరిమితం చేయాలి ఇందువల్ల దేశంలోని ఇతరప్రాంతాలకు ఈ బియ్యాన్ని పంపవచ్చు (3) ప్రత్యామ్నాయఆహారపదార్థాలను క్రమపద్ధతిలో ప్రోత్సహించాలి ఉదాహరణకు బియ్యంవాడే ప్రాంతాలలో, కొంత గోధుమను, ఇతరపదార్థాలను ఉపయోగించేటట్లు చూడాలి ఇలా చేయడంవల్ల ఆరోగ్యంకూడా మెరుగయిన ఉత్పత్తి వాడకాలనుకూడా అధికం చేయాలి (4) స్వల్పకాలపు పంటలను తక్షణమే పండించాలి. బంగాళాదుంప, అరటి ఉపయోగాలను అధికంచేయాలి (5) చేపలవాడకంకూడా అధికం కావాలి (6) పీలుగా ఉన్న కొద్దిభూమిలో సేనా మొదలు మొదలైనవాటిని పండించాలి ఈ పని, తగిన పంటలను పెంచాలి (7) వ్యవసాయోత్పత్తికి సంబంధించిన సహాయ కార్యక్రమాలను ప్రత్యేకించాలి గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో స్వల్ప సహాయ కార్యక్రమాలను నిర్వహించాలి (8) ధాన్యాలను నిల్వచేయకూడదు నిల్వచేయకుండా తగుదర్యాలను ప్రభుత్వం తీసుకోవాలి (9) స్వల్ప వ్యవధి కార్యక్రమ నిర్వహణలో అధికారుల అవధికారుల మధ్య పూర్తి సహకారం ఉండాలి ప్రతి గ్రామానికీ, వీలైతే ప్రతి కుటుంబానికీ ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ణయించాలి కాస్త్రీ వ్యవసాయశాఖలు తీవ్రంగా కృషిచేయాలి

దీర్ఘకాలానికి సంబంధించిన సమస్యా పరిష్కారానికి ఉత్పత్తిని అధికం చేయడం ఒక్కటే మార్గమన్నారు ఇది వరలో ఆహారోత్పత్తి తగినంతగా అభివృద్ధి కాలేదనీ దేశఆర్థిక పరిస్థితి అంతా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నందున వ్యవసాయోత్పత్తి హెచ్చు కావాలనీ అన్నారు ఊసర, కమిటె నేలను పంటభూములుగా మార్చాలనీ ప్రభుత్వమూ, ప్రజలూ కలిసి కృషి చేస్తే ఆహార సమస్యను సంతృప్తికరంగా పరిష్కారం చేసుకోవచ్చునని అన్నారు

కాశ్మీర్ సమస్యపై మండలిలో భారత ప్రభుత్వంతీసికొన్న విధానాన్ని ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని శ్రీ నెహ్రూ వివరించారని తెలిసింది రమ్యా భిర్మించిన స్పుత్నిక్‌ను ప్రస్తావించి, ఇలాంటి బాటి నిర్మాణం వల్ల ప్రపంచ ప్రజలలో ఒక విధమైన భయం ఆవహించిందన్నారు.

విదేశాలనుండి తగినంత సహాయం రావచ్చునని శ్రీ కృష్ణమాచారి అన్నారు

అధికార భాషా సంఘం నివేదికను విద్యా సంస్కరణలను గురించి కూడా కార్యవర్గం చర్చించింది. కాని నిర్ణయాలు ఏమీ తీసుకోలేదు.

శీతజ్వరం 92 మంది మృతి

టోకియో నవంబరు 17 జపానులో సుమారు 80 లక్షలమందికి శీతజ్వరం సోకింది. ఈ జ్వరంవల్ల మరణించిన వారి సంఖ్య 92 దాకా పెరిగింది నిన్న శీతజ్వరం నిరోధించే 19 గ్యాలనుల టికాయందు దేశంలో పేర్కొన్న ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేశారు.

కంచపుల్లర్లు రద్దు అయినవి

నెల్లూరు, నవంబరు 12 జమీందారుల పొలాలలో గ్రామ అధీన, పోరంబోకు, ధూమలలో పశువులను పుల్లరి ఇచ్చి కేవుకు చేసుకొంటే పుల్లరి పేలం పద్ధతి రద్దయినదనీ ఇక ప్రభుత్వ అటవీ శాఖ ఆధీనంలో వున్న అడవుల పుల్లరి తప్పి, గ్రామ అధీన కంచెలంటూ ఏవీ లేవని రైతులు గుర్తించాలని జిల్లా జమీందార్ రైతు సంఘ కార్యదర్శి శ్రీ రావిపాటి మహానంద ప్రకటిస్తున్నారు

రేపల్లె పురపాలక ఎన్నికల తేదీలు

రేపల్లె నవంబరు 16 పురపాలక సంఘానికి ఎన్నికలు జరుపవలసిందిగా పుత్తిన్నులు వచ్చినవి అభ్యర్థి పత్రాల స్వీకరణ యీ నెల 29 న, పోలింగు డిసెంబరు 28 న జరుగుతాయి ఎన్నికలకు సంబంధించిన ప్రకటన యీ నెల 19 న జరుగుతుంది

కృష్ణాజిల్లా పంచాయతీ అధ్యక్షుల సంఘం

కటకుట, నవంబరు 18 కృష్ణాజిల్లా పంచాయతీ అధ్యక్షుల సంఘమునకు యీ దినుక వారిని కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు అధ్యక్షులు శ్రీ చెన్నుపాటి రామకోటయ్య తెలియజేస్తున్నారు

శ్రీ సుత్తా వెంకటసత్యనారాయణ, శ్రీ యస్ పి పి వరదాచార్యులు ఉపాధ్యక్షులు శ్రీ ఘంటా కృష్ణమూర్తి కార్యదర్శి శ్రీ గుడివాడ రామచంద్రరావు, శ్రీ మల్లి పెద్ది దశరథరామయ్య సంయుక్త కార్యదర్శులు, శ్రీ శంకర సుబ్బారావు క

గంటల పంచాంగం

శోభకృత్ సం॥ కార్తీక బహుళ త్రయోదశి 1957 సం॥ నవంబరు 19 మంగళవారం మం॥ త్రయోదశి రా॥ 2 14 చిత్ర 20 40 సూర్యో॥ రా॥ 1 52 ల॥ 8 31 కు
భా॥ చతుర్దశి నవంబరు 20 బుధవారం మం॥ చతుర్దశి 28-52 స్వాతి 18-58 సూర్యో॥ 24-15 ల॥ 1 45 కు

ఆంధ్రపత్రిక

ఒక రోజుకి మొదటిరోజు
పరమపద ఉత్సవము నవ మహనీయుల కగి రా
జోరంతకి మని చేయబడినది
పరాయణము పరమపదప్రాప్తమగు నెట్లన్
(మహాభారతము)

గౌతులంబ సం॥ కార్తీక బహుళ త్రయోదశి
మంగళ వారం

ఇహ సుఖం కోసమేమతం

మతము, ఆధ్యాత్మికచింతన అన్నవి నిత్యజీవితంతో సంబంధం లేనివని, అవి ఇహానికిగాక, పరానికి చెందినవని ఒక అభిప్రాయం సర్వత్రా వ్యాపించి వున్నది ఆర్థిక, సాంఘిక, రాజకీయ వ్యవహారాల్లో, కార్యకలాపాల్లో నిమగ్నులైనవారికి మతంతోగాని, ఆధ్యాత్మిక చింతనతోగాని అవసరం వుండదనే అభిప్రాయంకూడా ప్రబలంగా వున్నది. అందువల్లనే ప్రజలు మతానికి దూరు కాకుండా వున్నారు. మతాచారాలను విజ్ఞానంలేని, బుద్ధి వికసించని వారు ఏర్పాటు చేసిన మూఢాచారాలని, మతబోధలు మూఢనమ్మకాలని ప్రచారం జరుగుతూ వున్నది మానవుల ప్రవర్తనను తీర్చి దిద్దేదే మతం అని, ఆధ్యాత్మిక చింతన మానవులను సన్మార్గవర్తనులుగా చేస్తుందని అంగీకరింపనంత కాలము ఈ దుష్ప్రచారం సాగుతూనే వుంటుంది మతసారాన్ని గ్రహించక, కాష్యాచిహ్నాలకు, క్రతువులకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రారంభమైననాడే మతంపై సమ్మకం సడలింది క్రమంగా ప్రజల మనస్తత్వములోనూ మార్పు వచ్చింది దృక్పథం పూర్తిగా మారిపోయింది

- ప్రజలు వారి కష్టాలను, ఆ కష్టాలకు కారకులైనవారిని గుర్తించకుండా వుండగలందులకు పై తరగతులవారు మతాన్ని ప్రవేశపెట్టారని, తిండి, బట్టలేనివారికి మతంతో పని ఏముందని కొత్త తత్వం ఒకటి బయల్దేరింది తన్నుతాను తెలుసుకొనడానికి మార్గాలు చూపే మతాన్ని, తనసంగతి తనకు తెలియకుండా చేయడానికి కొందరు స్వార్థపరులు ప్రవేశపెట్టారనే వారు 'మతం' గురించి ఏమీ తెలుసుకొనలేదని, తెలుసుకొనడానికి ప్రయత్నించలేదని చెప్పవలసి వుంటుంది. శాస్త్రపరిశోధనల ఫలితంగా విజ్ఞానం వృద్ధి పొందినకొద్దీ మతంపై విశ్వాసం తగ్గడం చిత్రంగా కన్పిస్తుంది శుభాచారములను నిష్ఠతో, నియమబద్ధంగా పాటించి జ్ఞానమును పొంది, ఇతరులకు జ్ఞాన మార్గమును చూపినవారు ఎందరో వున్నారు ఈ విధంగా జ్ఞాన సముపార్జనకు కృషిచేస్తూ లోకకల్యాణానికి, ప్రజల శాంతి సౌఖ్యాలకు వారు ఎంతగానో తోడ్పడినారు

భారత ఋషులు అవలంబించిన మార్గమే నేటి సంక్షుభిత ప్రపంచానికి శాంతిని, పీడిత ప్రజాళికానికి సౌఖ్యాన్ని ప్రసాదింపగలదని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రపంచ మతమహాసభను ప్రారంభిస్తూ వెల్లడించారు జీవితంలో ఆధ్యాత్మిక విలువలకు తగినస్థానం లేకపోతే మానవుడు తన విజ్ఞానాన్ని, పరిశోధనా శక్తిని వినియోగించి తయారు చేసిన ఆయుధాలు, అస్త్రాలు ప్రపంచాన్ని నాశనం చేయగలవని శ్రీ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు మానవునకు మతం ముఖ్యమేగాక తప్పనిసరి అని రాష్ట్రపతి ఉద్బోధించారు

భారత దేశంలోనే గాదు, ప్రపంచం అంతటా కూడా మతంపేరిట అనేక అకృత్యాలు జరిగినవి అనాచారం ప్రబలిందనినప్పుడు, అనుకూలమైనప్పుడు మాత్రమే 'మతం' స్ఫురణకు వస్తున్నది ఈపరిస్థితి పూర్తిగా తొలగిపోవాలి మానవుల మనస్సులు, హృదయాలు మార్పు చెందాలని ఆధ్యాత్మిక దృక్పథం ఏర్పడాలని, అప్పుడే మానవ సంరక్షణ సాధ్యం అని మహాసభకు అధ్యక్షత వహించిన డాక్టర్ రాధాకృష్ణన్ హెచ్చరించారు ఆధునికశాస్త్ర పరిశోధనలకు విరుద్ధమైన మతానికి ప్రస్తుత ప్రపంచంలో స్థానం లేదని, ఏ మతమైనా శాస్త్రం నిరూపించిన సత్యానికి బద్ధమై వుండాలని అన్నారు ఇటీవల జరిగిన అంతర్జాతీయ రెడ్ క్రాస్ మహాసభ మానవ హృదయాన్ని సంస్కరించడానికి కృషి చేస్తున్నట్లే, ఈ మత మహాసభ మానవుల మనస్సులను సంస్కరించడానికి కృషి చేయవలసి వుంటుంది ఈసంస్థల కృషి ఫలించడం మీద నే ప్రపంచ భవిష్యత్తు ఆధారపడి వుంది

మధ్యప్రదేశ్‌లోని క్రైస్తవ మరాలు

నియోగి సంఘ నివేదికపై సమితి విమర్శ

న్యూయార్క్, నవంబరు 16 మధ్యప్రదేశ్‌లోని క్రైస్తవ మతాలపై నియోగి సంఘం నివేదిక అతిశయోక్తిగా ఉందనీ, ఈ సంఘం హిందువులను మించి వ్యవహరించిందనీ సమితి సహాయదాన నివేదికలో విమర్శించారు

ఈనివేదికలో పేర్కొన్న అంశాలు నిజమే అయినా, నివేదికలోలానంగురించి ఒక నిర్ణయానికి రావడం తగదని దీనిలో తెలిపారు.

ఈ నివేదికను డాక్టర్ ఎ కృష్ణస్వామి తయారుచేశారు అల్పసంఖ్యాకుల రక్షణ జాతివివక్షత నిర్మూలనకు సంబంధించిన సమితి ఉపసంఘానికి ఈ నివేదికను సమర్పిస్తారు ఈ నివేదికను ఉపసంఘం శ్రీకృష్ణస్వామికి అప్పగించింది. 80 దేశాలనుండివచ్చిన నివేదికలను అనేక అధికార సంస్థలు అందజేసిన సమాచారాన్ని ఆధారంగా తీసికొని ఈనివేదిక సమకూరుతూ వుంది

అనాథ శరణాలయాలను, పాఠశాలలను పెంచడానికి క్రైస్తవమతాలు నిర్వహిస్తూండడ వల్ల ఇది ఒకవిధమైన ప్రచారమని భావించే అవకాశం వుందనీ, కాని తటస్థవాదుల్లో మతిప్రచారాన్ని నిషేధించడంద్వారా ఈసమస్యను పరిష్కారం చేయవచ్చునని శ్రీకృష్ణస్వామి తెలిపారు బలే ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలోనూ ఈమతసంస్థలు అనేక మంది పిల్లలకు విద్య నేర్పాయనీ, మతాలు ఇందుకు పూనుకొనకపోతే ఈ పిల్లలకు విద్య అబ్బదికాదనీ అన్నారు

మతేతరులు పరిపాలనకు ఎంతేమాత్రం చేయాలన్నా కొన్నిపరిస్థితులలో మతవ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం తప్పదన్నారు క్రైస్తవమతాలు వ్యవహరించే తీరుపైనేగాక, అమతాలుగల దేశపరిస్థితినిబట్టికూడా మతాలపట్ల అవలంబించవలసిన విధానం ఉంటాలన్నారు కొన్ని సమయాలలో ఈమతాల ప్రాబల్యాన్ని అతిశయించి చెపుతున్నారనీ, ఇందుకు ఉదాహరణ నియోగి సంఘమనీ అన్నారు ఎంతోమందిని క్రైస్తవులుగా మార్చారని ఈసంఘం చెప్పిందే కాని దానిని ఋజువు చేయలేదన్నారు ఈనివేదికను క్రైస్తవులేకాక, ఇతర మతస్థులుకూడా విమర్శించారన్నారు

దొంగతనం నేరానికి ఏడాది కఠినశిక్ష

యలమంచిలి నవంబరు 15: ఆగస్టు 28 రాత్రి సూరిశెట్టి సీతారామయ్య ఇంట్లో ప్రవేశించి ఆయన కుటుంబంలోని ఒక స్త్రీ మెడలోని పుడలను లాగడానికి ప్రయత్నించిన నేరానికి యూరంశెట్టి కామమంతు అను మారిజనునికి స్పెషల్ మేజస్ట్రేటు ఏడాది కఠినశిక్ష విధించారు. (స్వ వి)

ప్రచ్ఛన్నయుద్ధమార్గాన్ని వర్జించి శాంతిమార్గంలో పడాలి

నెహ్రూ ప్రసంగం: చెప్పేదాన్ని ఆచరిస్తేనే ఫలితం అని విశదీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 17 రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, నేడు ప్రారంభం అయిన విశ్వధర్మ సమ్మేళనంలో మాట్లాడుతూ, ప్రపంచం భవిష్యత్తుకు అహింస తప్ప మార్గాంతరం లేదని స్పష్టంచేశారు

ఈపథ శాంతిలో మైదానంలో ప్రారంభమైంది ఇంగ్లండు కాంగో రష్యా జర్మనీ, పాకిస్తాన్ కంబోడియా ఇండోనేషియా మొదలైన దేశాల ప్రతినిధులు వచ్చారు క్రైస్తవ సోదరులు, ముని సుశీలకుమార్జీ ఈ పథను ఏర్పాటుచేశారు పథా ప్రారంభంలో వివిధ మతాలకు సంబంధించిన ప్రార్థనలు జరిగాయి ఇందులో రష్యా ప్రధాన మతాధికారి శ్రీ రుయుటిస్కీ, మధ్య ఆసియా ప్రతినిధి ముఫ్తీ బఖబోవ్ సంత్ కుర్దాజీ మహారాజ్ ఆ పాల్గొన్నారు

ఈ పథలో మాట్లాడుతూ, భారతదేశాలు, భారత ప్రజలను, నిత్యజీవనంలో గూడా అహింసను ఆదరించవలసిందిగా కోరారు

మతానికి ఆధ్యాత్మిక ధర్మానికి జీవితంలో స్థానంలేనివాడు, ఎంతటిపదార్థ విజ్ఞానాన్ని పాఠించినా, విజ్ఞానం తప్పదని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ మానవుల తెలుబుద్ధిని, ఆత్మోన్ముఖంగా మరలించి, బుద్ధి వికసనాన్ని పారమార్థిక స్థితిలోనికి దూరాంతరం చెందించుటకే కల్గి తే నేగాని, లోకానికి మాత్రంలేదని చెప్పారు. భారతప్రజలు రామ ఇతరులకంటే ఉన్నతులు అనే భావాన్ని పెంపొందించుకోవడం తగదని, పూర్తిగా అహింస, అహింస, అని మాట్లాడి ప్రయోజనంలేదని, దాన్ని ఆదరణలో పెట్టాలని హెచ్చరించారు.

డా॥ రాధాకృష్ణన్, శ్రీ నెహ్రూలు తమ ప్రసంగాలలో కులమత భాషా విషయకమైన సంఘర్షణలను ఖండించారు. సమాజాన్ని ఇతరులపట్ల అదరాన్ని సహృదయము, పెంపొందించుటకు గతి తేప్పు, సమం అహింసను గూర్చి ప్రచారంచేసి బోధించలేదని గూడా అన్నారు

కేంద్ర విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గూడా ఈ పథలో మాట్లాడారు. ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలు శాంతి కోరుతున్న ఆయుధ నిర్మాణాలు, అందులో పోటీలు తగలేదని, ఈ విషయంలో ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చి, వారి విధానాలను మార్చేందుకు ప్రజలు కృషి చెయ్యాలని, ప్రపంచంలో వివిధ దేశాలలోని మత నాయకులు, ఇందుకు కృషిచేసి, ప్రపంచం అహింసాత్మకమైన మార్గంలో పయనించేట్లు చూడాలని, ఆయన కోరారు.

ఈ సందర్భంలో జరిగిన ప్రతినిధుల సభలో బహుదేశాల ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు రష్యా ప్రధాన మతాధికారి శ్రీ రుయుటిస్కీ భారత ప్రజల అత్యంత శాంతి కాముకులని ప్రపంచంలో అందరితోను వారు సహవాసాన్ని కోరడం తమకు సంతోషాన్ని చేకూరుస్తున్నదని అన్నారు "శాంతి కోసం పోరాటాలలో సంజరుగుతున్న ఈ సభ రష్యా ప్రజలమనస్సులకు వచ్చిందని చెప్పారు

ముస్లిం బఖనోవ్ అరబ్బీ భాషలో మాట్లాడారు శాస్త్ర విషయాలలో ఎంత విజ్ఞానాన్ని సంపాయించినా, దాన్ని మానవ సంగ్రహం కోసం వినియోగించినప్పుడే, దానికి ప్రయోజనం అంటూ వుంటుందని ఆయన అన్నారు

అమెరికా ప్రతినిధి శ్రీ విక్టోర్కీ మాట్లాడుతు ప్రపంచ శాంతి సాధన కార్యాలు అంతా భారత దేశంమీద పడివున్నాయని భారత దేశంవాదే ప్రపంచం అన్ని ఆశలు పెట్టుకు వున్నదని చెప్పారు

సత్యం అహింసాతప్ప ఇంకో మార్గంలేదు

రాష్ట్రపతి విశదీకరణ

ఈ విశ్వధర్మ సమ్మేళనం సభలను రాష్ట్రపతి డా॥ ప్రసాద్ ప్రారంభించారు మతానికి, ఆధ్యాత్మిక ధర్మానికి జీవితంలో ఉచిత స్థానం ఇవ్వకపోతే గాని, ప్రపంచ శాస్త్ర విజ్ఞాన విషయకంగా, ఎంత అభివృద్ధి చెందినా లాభంలేదని ఆయన అన్నారు ఇప్పుడు, అపారమైన మారణాయుధాలు సృష్టి కావడం వల్ల, మనుష్యులు ఆత్మనాశనం కోసం, హింసా మార్గాన్నుంచి బుద్ధిని మరలించి, అహింసామార్గంలో పెడుతున్నందుకు రాష్ట్రపతి సంతోషాన్ని వ్యక్తం చేశారు "ప్రస్తుతం ప్రపంచం అతి ప్రమాదకరమైన పథంలో పడిపోయివుంది ఇందులోంచి బయటపడ్డానికి మార్గం సత్యం అహింసా మార్గాన్నే, వేరుమార్గం ఏదీ లేదు తూర్పూ పడమరలు ఒక్కటే, మానవులలో కాని శాంతిని సాధ్యాన్ని చేకూరుస్తుంది అన్నారు

ఆధ్యాత్మిక జీవన ప్రాశస్త్యం

రాష్ట్రపతి ఈ సందర్భంలో ఆధ్యాత్మిక జీవన ప్రాశస్త్యాన్ని గురించిగూడా మాట్లాడారు మతంలో పారమార్థిక సరిగ్గ మనుష్యుల గనుక అందులో కలిగితే, అప్పుడు అనుమానాలు, భయాలు అన్నీ తొలగిపోతాయని, విశాలమైన దృష్టి ఏర్పడి సర్వమత భావం కుదురుతుందని, ఈ సర్వమత భావంయొక్క అనుభూతి స్వరూపమే, ఆధ్యాత్మికం జీవనం అని ఆయన అన్నారు "ప్రపంచంలో శాంతిగాని, సౌఖ్యంగాని పారమార్థిక జీవనంతో ముడిపడివున్నాయి" అని చెప్పారు బహిర్గత సౌభాగ్యం అవసరమే అయినా, అది, మానవజీవిత పరమార్థం కాదని, పద్దులకు సౌఖ్యాన్ని చేకూర్చడానికి, బహిర్గత సౌభాగ్యం అన్నది ఒక మార్గం మాత్రమేనని విశదం చేశారు.

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ మాట్లాడుతూ ఈలా అన్నారు:

ప్రస్తుతం మానవలోకం కేవలమే విజ్ఞానమే ప్రాధాన్యం ఇస్తున్నది దీన్ని మనం ఆత్మోన్ముఖం జేసి, పారమార్థికస్థితిలో పడివప్పుడే, ప్రపంచానికి శ్రేయస్సు జరుగుతుంది ఇంతకాలం లోక పరిణామం వేరే మార్గంలోనే.

"మతం, మతం, అంటే లాభంలేదు అది అభివృద్ధికి శాస్త్రవిజ్ఞాన దర్శనానికిగూడా ఆటంకం కల్పించేదిగా అయివుండాలి శాస్త్రవిజ్ఞానికి, మతానికి విరోధంలేకుండా మార్గం కోవాలి అటువంటి మతాన్ని సృష్టించుకోవడం అవసరం కాదు"

"మతంయొక్క లక్ష్యం ఒక్కటే మానవునిబుద్ధి పారమార్థిక స్థితిగా రూపాంతరం చెందేట్లు చెయ్యడం; మతం అన్నది, వస్తు: వ్యక్తిత్వ రూపాంతరీకరణం బుద్ధి తీర్చిదిద్దబడి మనస్సును, దివ్యమైన ఆత్మగా మార్చడం జరిగిన బుద్ధిని ఆధ్యాత్మిక స్థితికి తీసుకుపోవడమే, పరమధర్మంగా, అన్ని మతాలు చెబుతున్నాయి. ఈ నీతి సాధించాలంటే, అరిషడ్వర్గాలను జయించాలి విశ్వప్రేమను, సర్వభూతహితభావాన్ని పెంపొందించాలి ఇదే ఆత్మపరమానికి మార్గ

మునిసుశీలకుమార్జీ ప్రసంగం

ఈ పథలో మునిసుశీలకుమార్జీ శ్రీ శాంతి ప్రసాద్ జైన్ కాకాకాలేల్కర్ ప్రభృతులుగూడామాట్లాడారు మునిసుశీలకుమార్జీ "శాస్త్రవిజ్ఞానం అనేదేవాలయంలో, అహింసా అనే దేవతను ప్రతిష్ఠించినప్పుడే, ప్రపంచానికి శాంతి సౌఖ్యము చేకూరుతాయి" అన్నారు.

అహింసాధర్మ ప్రభావానికి మహాత్మాగాంధి జరిపినకృషి శ్రీ నెహ్రూ చెప్పిన కృషిని, శ్రీ శాంతిప్రసాద్ జైన్ మెచ్చుకున్నారు పరిణామల్ల ప్రపంచం, అహింసాధర్మాన్ని గుర్తించడం సంభవించింది అన్నారు

అహింసా ధర్మంవల్లనే ప్రపంచానికి సంగ్రహం

విశ్వధర్మ సమ్మేళనంలో భారత నాయకుల ప్రసంగాలు

న్యూఢిల్లీ, నవంబరు 17 ప్రచ్ఛన్నయుద్ధం అనేది మనుష్యుల మనస్సులను కలుషితం చేస్తుందని, దీనివల్ల వారిలో మాత్సర్యం, ద్వేషం, హింస మొదలైన దుష్టలక్షణాలు పెరిగిపోతాయని, ఈ పద్ధతివల్ల ప్రపంచంలో ఏ ఒక్క సమస్యా పరిష్కారంకాదని, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు విశ్వధర్మసమ్మేళనంలో మాట్లాడుతూ అన్నారు

మనుష్యుడు ఇప్పుడు అంతర్గతపర్యటనం సాధ్యమయ్యే కొత్తదినయాలనుగూడా తెలుసు కుంటున్నాడని, అయినా, ఆకాశవిచేతుల్లో, తన కొత్త విషయాలు ప్రపంచ సంక్షేమానికి ఉపయోగపడతాయా, విశాలానికి ఉపయోగపడతాయా తెలియకుండాపోతున్నదని, అయితే ఇప్పుడు పూనుకున్నట్లే ఈప్రచ్ఛన్నయుద్ధం సాగితే, మానవజీవితం పరమార్థం కాదని, పద్దులకు సౌఖ్యాన్ని చేకూర్చడానికి, బహిర్గత సౌభాగ్యం అన్నది ఒక మార్గం మాత్రమేనని విశదం చేశారు.

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ మాట్లాడుతూ ఈలా అన్నారు:

ప్రస్తుతం మానవలోకం కేవలమే విజ్ఞానమే ప్రాధాన్యం ఇస్తున్నది దీన్ని మనం ఆత్మోన్ముఖం జేసి, పారమార్థికస్థితిలో పడివప్పుడే, ప్రపంచానికి శ్రేయస్సు జరుగుతుంది ఇంతకాలం లోక పరిణామం వేరే మార్గంలోనే.

"మతంయొక్క లక్ష్యం ఒక్కటే మానవునిబుద్ధి పారమార్థిక స్థితిగా రూపాంతరం చెందేట్లు చెయ్యడం; మతం అన్నది, వస్తు: వ్యక్తిత్వ రూపాంతరీకరణం బుద్ధి తీర్చిదిద్దబడి మనస్సును, దివ్యమైన ఆత్మగా మార్చడం జరిగిన బుద్ధిని ఆధ్యాత్మిక స్థితికి తీసుకుపోవడమే, పరమధర్మంగా, అన్ని మతాలు చెబుతున్నాయి. ఈ నీతి సాధించాలంటే, అరిషడ్వర్గాలను జయించాలి విశ్వప్రేమను, సర్వభూతహితభావాన్ని పెంపొందించాలి ఇదే ఆత్మపరమానికి మార్గ

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ మహాత్మా గాంధిని గురించి రెండుమాటలు చెప్పారు. "చాలామంది వాళ్ళు పార్లు, మహాత్మాగాంధీని, ఆమెరికాకు వెళ్ళి, అక్కడ ఉపన్యాస పర్యటనానికి దిగవలసిందిగా కోరుతూవుండేవారు అమెరికాలో అన్ని విషయాలను డబ్బుతో కొలుస్తారుగనుక, అక్కడి తిరిగితే, లక్షలకు లక్షలు సంపాదించవచ్చునని గుర్తు, వీరు, గాంధీజీని పురికొల్పుతూ వుండేవారు ఈ మాటలకు గాంధీజీ ఇట్లా సమాధానం ఇచ్చారు "నేను ఒక సిద్ధాంతాన్ని ప్రచారిస్తున్నప్పుడు, దాన్ని నేను స్వయంగా, నా జేబులో ఆదరణలో పెట్టిమోసిం చే, ప్రచారం చేసుకోగలను అంటేగాని, ఉపన్యాసాలవల్ల ఏదీ, ప్రచారంలోకి రాదు నా పద్ధతి సరిఅయింది అయితే, నాకు విజయంతప్పదు అప్పుడు ప్రపంచం అంతా గూడా, దాన్ని తెలుసుకుంటుంది" మహాత్మాగాంధీ ఒక్కరాండే పేజులో మహాపేరోలోనం తప్ప తన జీవితంలో, ఎప్పుడూ విదేశాలకు పోయి ఉండలేదు అయినా ప్రపంచంలో ఆయనకూడుకు పున్న విలువ అప్పుడు గాని, ఇప్పుడుగాని మరొకరి కూడుకు లేదు ఆయన పలు పనిపడి ఆటుపంటేకి ఆయన మరణానంతరం అని, మరీ అధికమైంది"

"మనదేశంలో మనుష్యకుటుంబం" అంటూ మాటలు చెప్పేవారు. చాలామంది వున్నారు ఈ సిద్ధాంతం అనాదిగా మనదేశంలో వుంది అయితే, దీన్ని ఆదరణలో పెడుతున్నవారు ఎంతమంది వున్నారు? మనలో మనం పోట్లాడుకుంటూ వుంటాము ఇది అంతా చూస్తుంటే, మనమనుష్యులు రెండువిధాలుగా పనిచేస్తున్నట్లు కన్పిస్తుంది ఇంట్లో ఒకపద్ధతి, బయట ఒక పద్ధతి, ఇట్లా మనం వ్యవహరిస్తున్నాము ఇది మంచిదికాదు మనకి మాటలవల్ల ప్రపంచాన్ని మార్చడం సాధ్యం కాదు అందుకు కోపము, మూర్ఖత, కారణాలు అని శ్రీ నెహ్రూ విశదం చేశారు ఈ పరిస్థితులలో "ఏమిచ్చివాడో, ఏదో చేస్తే, కొంతలు అంటుకుపోగలవని హెచ్చరించారు.

మనుషులమధ్యగురించి, ఋషులు మధ్యగురించి, మాట్లాడ్డం ఒకటి మనలో అధికమైపోయింది వారి సంతతివాళ్లు అన్న గర్వంగూడా మనలో వుంది అయితే ఈ కబుర్లవల్ల, ఈ గర్వంవల్ల జరిగేదిమాత్రం ఏమీ కన్పించదు ఆ మనుషులు, ఆ ఋషులు ఎటువంటి వాళ్ళన్నదికాదు, ప్రధానం; మనుష్యు ఎటువంటివాడవు అన్నది కావాలి మనం, ఈరోజున భారతదేశాన్ని పైకి తీసుకురావడాన్ని గూర్చి ఆలోచించాలి అంతేగాని, వేల సంవత్సరాల నాటి సంగతులను గూర్చి ఆలోచించడం కాదు మనం చెయ్యవలసింది మనసిద్ధాంతాల ప్రకారం పనిచేస్తూ, అందుకోసం చెయ్యవలసిన త్యాగాలను చేస్తే, మనల్ని ఉద్ధరించు కొనడమేగాక, ఇతరులను గూడా ఉద్ధరించగల్గుతాము."

ఒంగోలు పురపాలన

పూర్వ కవిపాపనరుపై ఆరోపణలు

ఒంగోలు, నవంబరు 16: నిన్న మొన్నటిదాకా ఒంగోలు పురపాలక సంఘం కమీషనరుగా పని చేసిన శ్రీ ఎస్ పి రంగనాయకులపై పురపాలక సంఘ సభ్యులు శ్రీయుతులు నవులూరి వేణుగిరిరావు, ఎన్ సీతారెడ్డి, కె సుబ్బారావు గారలు చేసిన ఆరోపణలను విచారించేందుకు విజయవాడలోని స్థానిక పరిపాలనా శాఖ ప్రాంతీయోద్యోగి శ్రీ ఖలీల్ అహమ్మద్ నిన్న ఇక్కడికి వచ్చారు శ్రీ రంగనాయకులు వాయిదు హయాలలో కొన్ని అవకతవకలు జరిగినవని ఆరోపిస్తూ పురపాలక సంఘ సభ్యులు ఒక విజ్ఞప్తిని సమర్పించారు

ప్రాంతీయాధికారి విచారణ సందర్భంలో ప్రతిపక్షసభ్యులు తమవాక్యాలతో హాజరైనారు విచారణకు సంబంధించినవి కనుక ముంగమూరు జోంకనూ, తంగళ్ళ కాశీ రెడ్డునూ అధికారి తనిఖీ చేసి వాటికొలతలు తీసుకున్నారు.

ఒంగోలు పురపాలక వ్యవహారాల నిర్వహణలో కొన్ని అక్రమాలు జరిగిన మని పురపాలక సంఘ సభ్యుడు శ్రీ సుంకెళ్ళ వెంకటేశ్వర్లు చేసిన ఆరోపణలను విచారించేందుకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారి శ్రీ ఎ రంగారెడ్డి ఈ నెల 28వ ఇక్కడికి వస్తారు 28 24 25 తేదీలలో విచారణ జరుగుతుందని తెలిసింది

ప్రాంతీయ సేన విన్యాసం

మదరాసు, నవంబరు 18: ప్రజల కోరిక మనుసరించి ప్రాంతీయ సైన్యం లోగ్ సహాయక సేవకాను ఏర్పాటుచేసి, కొగన ప్రదర్శనం తేది 19 తేదీ సాయంత్రం మొదా రాత్రి 7 గంటలకు కార్పొరేషన్ స్టేడియంలో జరుగుతుంది 16, 17 తేదీలకని కొన్ని టిక్కెట్టు వాడినవి 19 20 తేదీలలో పనికి వస్తాయి 20 తేది చివరి ప్రదర్శనానికి సర్వ సైన్యాధ్యక్షుడు జనరల్ తిమ్మయ్య అధ్యక్షత వహిస్తారు.

మదరాసు, నవంబరు 18: ఆంధ్ర బాలానందం మదరాసులోని త్యాగరాయనగరంలో అంతర్జాతీయ బాల దినోత్సవం జరిపారు పేదల పిల్లలు అనేకమంది పాల్గొన్నారు విశేష వేషధారణ ప్రదర్శనం, నృత్యప్రదర్శనాలు జరిగాయి సినిమా ప్రదర్శనం జరిగింది కొంతమంది పిలలు శ్రీహరి మాట సూర్పి ముక్కుటగా మాట్లాడారు.

భూమిదాన శాసనం నమూనా

సర్వసేవాసంఘం కృషి

ఢిల్లీ నవంబరు 17: గ్రామదాన గ్రామాలనుగురించి రాష్ట్ర ప్రభుత్వాలు ఎట్లా శాసనాలుచేస్తే బాగుంటుందో చూపించేందుకు, సర్వసేవా సంఘంవారు ఒక నమూనాన్ని తయారు చేస్తున్నట్లు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఇక్కడ వివరించారు.

శ్రీ నారాయణ్, శ్రీ ఎం ఆర్ మసాని, శ్రీమతి సుశీలనయ్యార్, శ్రీ ప్యారేలాల్ ఇక్కడ జరిగిన "గ్రామదాన దర్శాపరిషత్తు" లో పాల్గొన్నారు "గ్రామదానము, దాని కి సంబంధించిన రాజకీయ ఆర్థిక లక్ష్యాలు" అన్న విషయాన్ని గూర్చి వివరంగా మాట్లాడారు. గ్రామదానం అనగానే, సమిష్టి వ్యవసాయం అని అర్థంకాదని, ఈ ఉద్యమం ప్రజాస్వామ్య సమసమాజ నిర్మాణం అనే ఆదర్శాన్ని పరిపూర్ణంగా స్వీకరించిందనీ, ఈ విషయాన్ని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు గ్రామదాన గ్రామాలలో, పాలకవర్గం అంటూ ఒకటి తప్పక ఎర్పడుతుందా, తాము అన్ని జాగ్రత్తలు పడుతున్నట్లుగూడా శ్రీ నారాయణ్ వివరించారు అందుకోసమే గ్రామ సమాజాలను, గ్రామపంచాయతులను, గ్రామ సమితులను పెంపొందించడం జరుగుతున్నదని ఇందులో అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగా, జరిగినప్పుడే అవి అమలు జరుగుతాయని, చెప్పారు

శ్రీ మసాని వ్యవసాయకూలీల ఆర్థికంగా పెరిగేట్లు చూడవలసిందని, రైతు భూస్వామ్యాన్ని చెప్పకు చెందరనీయరాదని అన్నారు.

వ్యక్తి ఆస్తిహక్కుకి వ్యక్తిపెట్టడం భూమి దానం లక్ష్యంకాదని డా॥ సుశీలానయ్యార్ అన్నారు వ్యక్తిపై ఆస్తి దుర్వినియోగం కాకుండా దాన్ని తన హక్కులో వుంచవలసి వున్నదని అన్నారు

"గ్రామదానము, దాని కి సంబంధించిన రాజకీయ ఆర్థిక లక్ష్యాలు" అన్న విషయాన్ని గూర్చి వివరంగా మాట్లాడారు. గ్రామదానం అనగానే, సమిష్టి వ్యవసాయం అని అర్థంకాదని, ఈ ఉద్యమం ప్రజాస్వామ్య సమసమాజ నిర్మాణం అనే ఆదర్శాన్ని పరిపూర్ణంగా స్వీకరించిందనీ, ఈ విషయాన్ని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు గ్రామదాన గ్రామాలలో, పాలకవర్గం అంటూ ఒకటి తప్పక ఎర్పడుతుందా, తాము అన్ని జాగ్రత్తలు పడుతున్నట్లుగూడా శ్రీ నారాయణ్ వివరించారు అందుకోసమే గ్రామ సమాజాలను, గ్రామపంచాయతులను, గ్రామ సమితులను పెంపొందించడం జరుగుతున్నదని ఇందులో అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగా, జరిగినప్పుడే అవి అమలు జరుగుతాయని, చెప్పారు

శ్రీ మసాని వ్యవసాయకూలీల ఆర్థికంగా పెరిగేట్లు చూడవలసిందని, రైతు భూస్వామ్యాన్ని చెప్పకు చెందరనీయరాదని అన్నారు.

వ్యక్తి ఆస్తిహక్కుకి వ్యక్తిపెట్టడం భూమి దానం లక్ష్యంకాదని డా॥ సుశీలానయ్యార్ అన్నారు వ్యక్తిపై ఆస్తి దుర్వినియోగం కాకుండా దాన్ని తన హక్కులో వుంచవలసి వున్నదని అన్నారు

ఈ సందర్భంలో ఆమె ప్రభుత్వ నమూనా శాసనాలలోని ఒక గ్రామంలో పేర్లమూల్యం యం 58 90 సెంట్లు భూమి ఉన్నది అందులో 1955 లో 1 యం 10 సెంట్లు భూమి అమ్మివేశారు 1956 లో కొంత విక్రయాలు జరిగినవి. ఇప్పుడు కొన్ని అమ్మకాలు సిద్ధంగా వున్నారని తెలిసింది. ఈ అమ్మకపడ్డు ఆ గ్రామంలోని ధర్మ సంఘంగాక వ్యక్తుల స్వంతాలకు దుర్వినియోగపరచబడుతూండ తెలిసినది. ఈ దేశంలో హిందూధర్మ సంస్థకు వలె మహమ్మదీయధర్మ సంస్థలున్నాయి ఈ సంస్థలపేరిట వాటిలో దిశలు పరచిన ఆస్తులను, వ్యక్తులు దుర్వినియోగపరచటాన్ని ప్రభుత్వం అరికట్టాలని కన పనిలేదా? ఆస్తులు ప్రభుత్వానికి అలాంటి ధర్మాదాయాలపై అజమాయిషీ అధికారంలేదా? లేకపోతే ప్రభుత్వం ఈ ఆస్తులపై అజమాయిషీ వహించి, ధర్మసంస్థల ఆస్తిని సద్వినియోగ పరచగలిగే విధంగా శాసనాన్ని రూపొందించవచ్చును ఈ విషయం గాయింతా కొన్నాళ్ళుగడిస్తే మహమ్మదీయ ధర్మాదాయపు ఆస్తులన్నీ అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉన్నదని కాబట్టి ప్రభుత్వం ఈ ప్రమాదాన్నుండి, ధర్మాదాయపు ఆస్తులను రక్షించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుకున్నాను.

ఒంగోలు, మంగుడు అయ్యర్

తప్పు వ్రాసినా ప్యాసు విద్యాశాఖ సలహా?

ఆర్యా 1957 మార్చిలో జరిగిన స్కూల్ ఫైనల్ పరీక్ష పాఠ్యపుస్తకం ప్రశ్నపత్రం రెండవ భాగంలో "యుద్ధం" అనేదానికి అర్థవివరణ చేయవలసిందిగా విద్యార్థులను కోరారు. దీనికి తప్పుగా వ్రాసినా ప్యాసు విద్యార్థులు విద్యా, విజ్ఞానశాస్త్ర, పాంస్కృతిక సంస్థ, కాని బిక్

ఈరువు-కాదు-ఈలువు

ప్రకరణోచితము-పిల్లిపట్టిన తూలుబ్రు తెలుగు జాతీయము

ఆర్యా! తమపత్రికయందు, జర్పింపబడుచున్న "తేట తెలు - తేట లు"ను గురించి యిట్లు తెలుపుచున్నాడను. ఏపదార్థ నిర్ణయము సందర్భమను ప్రకరణ ప్రసంగము మున్నుందు జేయదగినది. విశేషించి విషాదాగ్ర స్థలములు వానిలో ప్రకరణమునకు ప్రాధాన్య మీయవలయును. ప్రస్తుత ప్రకరణము విచారింతము. ధృతరాష్ట్రుడు సంజయుని కాండవుల కడకు బంపినాడు "నెయ్యము జాటించి కడుందియ్యమెపంగ కలుగ్రెల్ల దీరుపటులుగాన్ గయ్యమును తలపులోనుగ నయ్యమ కుందనుడు మూసవట్టి తెలుపనన్ శాంతిప్రకారంబున గార్యంబు నడపి యొక్కపైమునుట యొడుగూర్చి రమ్మ్ అని కడాలాజ సంజయునకుం జెప్పంబడిన ధర్మజాని శాంతిమతులు, పర్యేధూతదయులు, మూర్ఖసోదృదంబులు, పూసజేజిగాని శోరిమిమాటలతో ధర్మజాని కనముపేక్షి కొన ధృతరాష్ట్రుండు పన్నిన మాయోపాయముగదా సంజయరాయబారము కావుననే సంజయుడు ధర్మసూతునితో క్షత్రియ కారవులు బుర్రలతో కెడదలంచి నేని కెప్పెదరేయధిక శ్రీ లాక్షణుల కక్షిపుడు మేలను భిక్షాన్నమైన మీనడ కమదన" అని స్పష్టముగా కెప్పెను. ఈ పాఠ్యమును గుర్తించియే ధర్మజాడు "ఆ రాజా పేయము నెయ్యము గాన మును కెప్పెదవు గదు, దీపులుగా నీరు దమ పాలుపడయక, శోరిమిమాటలకేల పేర్తురె చెపుమా!" యని అడిగినాడు. సంజయుడు కార్యసాధ్యమునేకోరిన మన్నువినియు దనకౌపట్యము గలిగిన మన్నువినియు సువ్విశ్వాసుడుగున్న యంధ కృష్ణ తివిదిరిగిపచ్చిన సంజయుడుచేసిన నింద పిడుగడిచిన పడువుపైనది. ప్రయత్నము ధి ంగకు గుటయేగాక తన వ్యాధ యయు నెలితి యు నా విమ్మృత మునుటచే జాతనికి మనోవ్యథ యుత్పన్న మైన నిద్దుర కట్టలేదు. నిదురుని విలిచి సంజయుడు తన్ను నిందించినవిధము చెలిపి "ధర్మజుడు మాట చొప్పివిధంబో యెంగుగుపనికి జేసి చింతిల్లితి నో పుదీపు చెలియాకెప్పినా యిలమట సులంగేయ" అని యనెను.

అంత నిదురుడు ధర్మజాని ప్రశంసించి "నీవు గొడుపుపారి నెఱిచేత పలుచిత, కదియతాల మచిరమైనపాలు పంచియుండు, పిలిపట్టిన లూలంపునేసి యున్న నేలపిల్లి పేర్పు" అన్నాడు 'ధర్మజాడెట్లు మాట్లాడియుండునో' అని రాజుడిగిన ప్రశ్నకు విదురుడిచ్చిన సమాధానమిది. సంజయ రాయబారమను వృతరాష్ట్రుని కౌపట్యము విదురునకు బాగుగా తెలియును ధర్మజాని విశేష శీలములు చక్కగా నెఱుంగును. అందుచే "నీవును నీ కొడుకు వింతకలుకు కాండవులకు చేసిన కీడులు చాలవు కాని భాగము వారికి పంచియిమ్ము రాజ్య భాగమియాక తియ్యని పెయ్యపు మాటలతో ధర్మజాని పంపిస్తి పలుపకెంచిన నీ కౌపట్యము పిల్లపేరదు' అని చెప్పుటలో విదురునిచే తక్కువ 'పిల్లిపట్టిన తూలుపు' అని జాతీయమును పలికించినాడు. ఇందు సంజయ రాయబారము నందలి ధృతరాష్ట్రుని కపట విమర్శిత బడినది. జంతువుల మధ్యాహారముగా గాని నీతులు చెప్పుట పాంప్రదాయ సిద్ధము మంత్రతంత్ర సిద్ధి పదేశములలో పిల్లి కౌపట్యము ప్రసిద్ధము. ఈ భారతమునందును మార్జాలమూషిక సంవాదము గమ మిం త మ ర్థ క. పిల్లి పట్టిన ప్రతము-పిల్లి పట్టిన తూలుపు-పిల్లి పట్టిన ఈరువు-ధృతరాష్ట్రుడు సంజయ రాయబారమను కపటవిశ్వాస మయగారము కౌపట్యము గాశేసు! దానిని తక్కువ పిల్లి పట్టిన తూలుపు అనుటఎంతయుం సమంజసము

తూలుపు అను పాఠమును గ్రహించి మాంసమని యర్థము చెప్పుట పరిగాదు కనుక కడకలపికదానిలో మాంసము మిన్న యైనను. మాంసము తిను జంతువైనను తక్కువ మాంసమును దిని చేయజాచునను బలిష్ఠమైన జంతువుకచ్చి పైబడినపుడా మాంసమును విడిచి పాఱుట గలదును కాబట్టి యనుట జాతీయ సుకు గాపట్యము అను పర్యాయ లక్షణచే చెప్పి కొనుట యుక్తము

కాపట్ల, అబ్బుకాలా పీరరాఘవయ్య

లోక్‌సభ నుండి ఐదుగురి నిష్క్రమణ

న్యూఢిల్లీ, నవంబరు 18 మద్రాసు లోని రామనాథపురం జిల్లాలో ఈ మధ్య జరిగిన సంఘటనలపై సభాపతి తీర్పుకు విరుద్ధంగా విదుదలను నిన్నుజాతి సమాధ్యక్ష పక్షులు లోక్‌సభ నుండి వెళ్లిపోయారు ఈ సంఘటనవల్ల బాధ పడినవారికి కేంద్రం చేసిన సహాయాన్ని దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ దాతార్ వివరించారు. ఈ సంఘటనపై 15 నిమిషాలు చర్చ జరిగింది. శ్రీ కాంతే తమ స్థానం నుండి పదే పదే లేచి, ఇది చాలా ముఖ్య సమస్య అని అనుటవల్ల దీనిపై చర్చ జరగాలని అన్నారు. ఈ సమస్యలో శాంతిభద్రతల ప్రశ్న ఉన్నదనీ, దీనికి పూర్తిగా రాష్ట్రాలదే బాధ్యత అని సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ కెప్పి సభ్యులు కూర్చోమన్నారు. ఇది అల్ప సంఖ్యాకుల సమస్య అని శ్రీ కాంతే అన్నారు. దానికి అల్పసంఖ్యాకులు ఈ సభ కార్య క్రమాన్ని అల్ప సంఖ్యాకులు అడ్డగించలేరని అయ్యంగార్ అన్నారు ఎన్ని సార్లు చెప్పినా వినకుండా శ్రీ కాంతే సభ పదే పదే లేవడంతో, సభ్యులపై క్రమశిక్షణ చర్య తీసికోవలసి ఉంటుందని సభాపతి అన్నారు. ఈ విధమయిన వ్యవహారానికి నిరసనగా కాంగ్రెస్ సభ్యులు వెళ్లిపోతున్నామని శ్రీ కాంతే నిష్క్రమించారు ఈయనతోపాటు మరో పలువురునిన్నుజాతి సమాధ్యక్ష సభ్యులుకూడా వెళ్ళిపోయారు

ఈ సంఘటనపై చర్చ జరపాలని ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని సభాపతి త్రోసిపుచ్చారు. ఇది పూర్తిగా నుద్రాసు రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారమని శ్రీ అనంత శయనం అయ్యంగార్ తీర్పు ఇచ్చారు

ఈరువు అంటే నరము

ఆర్యా, ఆంధ్ర మహాభారతము ఉద్యోగపర్వమున 26 అధ్యాయము 25 వ పద్యమును గురించి, శ్రీ కూడా విశ్రాంత సందేహమును వెలిబుచ్చుటయు సందుకు పలువురు పండితులు తమ అభిప్రాయములను చెల్లడించుట జూచితిని

సంజయుడు ఉపప్లావ్యమునుండి వచ్చి ధృతరాష్ట్రుని సమ్ముఖమున కాలదూరి చేపట్టి సంగతు లెఱ్ఱ కెప్పెనని పెర్కొన మిమ్మట మహారాజు నిద్రకాక ధర్మజాడు యుధిష్ఠిరుడు చేసిన పనులు ఇంద్రప్రస్థ విడుచుని వివరించుకొనుచు తన సందర్భములోనే విదురుడు "ఆ. నీవుగొడుపుపారి నెఱిచేత పలుచిత

కదియతాల మచిరమైన పాలు
పంచి యుండు పిల్లి పట్టిన లూలంపు
నేసియున్న నేల పెల్లనేర్పు"

తూ పద్యము తర్వాత 26 వది పద్యము "నీవు కపటమ, కర్ణ దుర్యోధనుల మీద రాజ్యభారంబు పెట్టి కొని యుండుదు రిది దుదిమట్ట చేరద పెట్టంబేని" అను పద్యమందలి భావము చూచినచో భీష్ముడు పాండవులా పాండవులందులు పెందలైన యిట్టి పరాక్రమవంతులు సంపాదించి రక్షించుచున్న పురరాజ్యమను కౌపాడుకొనుటకు, పరాక్రమ విహీనులు పాండు నందనులే సమర్థులనియూ నీ కొడుకు లింత గొప్పరాజ్యమును కాపాడుకొన జాలరనియూ పాండవులకు న్యాయముగా రావలసిన యర్థరాజ్యము, నిచ్చి వారి స్నేహము, పొందితేని వారి చే నీ కెనసుఖులు బుగా జీవించగలరు కాబట్టి క్షత్రియులు మా కా మీ కా జ్ఞ ము పై దరెత్తి చూచుటకు జంకుదురనియూ అటువంటి పరాక్రమ విహీనులకు భాగ మియ్యక నీవుకొడుకు పాడుకుమించిన యపకారములు పొంద పరిచితిరి యువ్వి టివైనను బుద్ధిమంతులైన వారి పుచిత భాగము పంచియిండు యట్లు చేయక "పిల్లిపట్టిన లూలంపునేసియున్న నేల పెల్లనేర్పు!" పెల్లదని యభిప్రాయము తూలుపుపరిగ్రహ మొంగా కాక పరమ పరమున్నంత పంపుం పథ్యులకూడా మాంసము కాదనుటకు వీలులేదు కదా!

మాంసమునకుసంబంధించిన దేవరము ఈ పరము క్షుద్రజంతువుది మాత్రము కాదుగొప్పజంతువుదైయుండును. పైగా బాగుగా నెండి, గట్టిగా కాలిపరి కలిగి మైనదనుకొనుడు అటువంటి పరము ప్రహరమును నీంపా కార్యులములకు లభ్యమయ్యెనేని వానిని కమలి మింగి జీర్ణము చేసికొను శక్తి కలిగియుండును. అయితే పొరపాటుచే మాంసాహారియగు క్షుద్రమైన పిల్లికి లభ్యమైనచో, నీ సువాసచే ఆ పరమును, పరల మహాప్రళయ కమలంటకు చేరకాశయుండు పిల్లిని అల్పజంతువైనను తనకు విరోధముగా నుండు కక్షలలంటి జంతువు చూచేనని పిల్లి పంటబడి యా పరమును తన స్వాధీన మొనర్చుకొనుట కక్షకాశముండును.

ఈ విధముగా పిల్లికి దొరకిన పరము లాగున మీకు యీ గొప్పరాజ్యము ధర్మరాజాయొక్క పొరపాటుచే జూడమున లభ్యమైనదనియూ, పిల్లిలాంటి అల్ప జంతువులను మీరు ఈ రాజ్యమును నిల్పుకొనుటకు దగ్గరవియగు కక్షిలాంటి కార్తవు లాక్రమించు కొనుటకు పనకాశముండు పనియు అట్లుకాకుండా క్రూరమగు సింహార్థులములతో సమానమగు క్షాంతి సంధానులకు వారి భాగము, వారికి పంగి వారితోపాటు మీరును సుఖముగా జీవింపుడని భావము

ముఖ్యముగా పిల్లికి పరము చెలి నెరదు దురాశపరులకు రాజ్యము పెల్ల నేరదని గ్రహింపవలెను పెద్దపడుగూరు, శ కొందపు

కాపట్ల, అబ్బుకాలా పీరరాఘవయ్య

లోక్‌సభ నుండి ఐదుగురి నిష్క్రమణ

[1 వ పుట తరువాయి]

చారు. తక్కాపి ఋణాలను రద్దుచేసి, కొన్ని మినహాయింపు పొందుకు ఇచ్చిందలపిండిగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు

ఇటీవల జరిగిన వరదలవల్ల జరిగినంత నష్టం ఇదివర కెన్నడూ జరగలేదని కూడ సభ్యుడు శ్రీ మహుస్వామి వివరించారు. అంటువ్యాధులు రాకుండ కట్టుదిట్టాలు చేసినందుకు పౌరాధికారులను ప్రశంసించారు వరద బాధితులలో బాధితులకు శ్రీ కి సం ధ న చేసినందా సహాయపడినందుకు కూర్గ్లూరుపేట సభ్యుడు శ్రీ మహుస్వామి ప్రశంసించారు వరదబాధితుల సహాయానికి ఇంకా ఎక్కువ డబ్బు సంజూరుచేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇట్లా చెప్పారు: శ్రీయుతులు తిమ్మా రెడ్డి సుబ్బారెడ్డిగారల వినతిపత్రములు అందగానే అక్కడికి వచ్చాను ఇటువంటి జన్మి ప్రకృతి ప్రళయాలు పైపెచ్చుకు సంభవించినవి చిక్కు లన్నింటినీ ఒక్క తోలాలో పరిష్కరించాలంటే సాధ్యం కాదు చాలా పనులు చేయవలసినదిగా కూడ సభ్యులిద్దరూ కోరారు"

ఇటువంటి బాధితుల పేదలే మాయాలుగా ఎక్కువ నష్టపడతారు. ముఖ్యమైన గ్రామాలలో విపరీతంగా నష్టం సంభవించింది వరద్వార పశుశారంలో పనులు చేసుకోడమే ఈ పరిస్థితి లో మనం చేయగల పనులలోకెల్లా మంచి పద్ధతి. పంచిలేచిన డబ్బూ, వస్తువులూ నిజంగా అవసరం ఉన్న వారికే అందేటట్లు చూడాలి వరద బాధితుల సహాయానికి ప్రభుత్వం ఒక కోటి రూపాయలు ఇచ్చినది అవ దలో పాడ్రాధికారులు ప్రజలకు కాయకష్టలా సహాయ పడ్డంలేదు పంతోషం

"అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యశాఖాధికారులు కట్టుదిట్టాలు చేస్తున్నారు అవసరం ఉన్న వారికి ప్రభుత్వం చేతనైన సహాయమంతా చేస్తుందని హామీ ఇస్తున్నాను వరద బాధితుల సహాయానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకుంచి రు 10 వేలు శ్రీ ఎ సి సుబ్బారెడ్డి తెచ్చారు ప్రధాని నెహ్రూ నిధినుంచిగూడా ఇంకు కొంత డబ్బు మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వం అర్థిస్తుంది"

"ప్రభుత్వం ఎంత సహాయమిచ్చినా ఇటువంటి ఆపదలలో ధైర్యం అత్యవసరం వరద బాధితులకు సహాయం చేయవలసినవే అంతేకాని, కాల్లి ంతకలవారికి, కాల్లింతలేని పేదలూ-అందరికీ పక్షపాతంచేటు తక్కాపి ఋణాల పనులు మొదలగా బాయిదాపేసి ప్రవర్తించేదు అంటే కాల్లింతకలవాళ్లకుమరికలవారందరూ పన్నులకూ, అప్పులకూ బాయిదాలూ కాల్లింతలే"

చేయగలిగిన సహాయమంతా ప్రత్యేకంగా పశాలలో చేయడమే వరద బాధితులకు చేయగల ఉత్తమ సహాయమని నా అభిప్రాయం అటువంటి సహాయం చెయ్యడానికి ప్రభుత్వం గట్టిగా నిర్ణయించు కున్నదని హామీ ఇస్తున్నాను"

"నాకా, వరదల్లో, ఇళ్లు కూలిన వాళ్ళల్లో చాలా మంది కార్మికులు కనుక వాళ్లే ప్రారంభిస్తే తమ ఇళ్ళను తక్కువ ఖర్చులో నిర్మించుకోగలుగుతారు.

ఈ సభ తరువాత రామకృష్ణ మఠం అధికారి స్వామి శుద్ధ చైతన్యానందగారు తదితరులు, జిల్లా కేంద్ర సంక్షేమ మండలి సభ్యులూ, సెంబంట్ జాతీ ఆ ణ లె న్సు సంఘం సభ్యులూ ముఖ్యమంత్రి కలుసుకొని వరద బాధితుల సహాయానికి చేయవలసిన ఏర్పాట్లను చర్చించారు.

బాధితుల సహాయ సంఘం

పంచాయతీ అధ్యక్షుడు శ్రీ అరవభూమి రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఈ నెల 14 వ తేదీన బాపట్ల పెయ్యి మండి వరదబాధితుల సమావేశమై వరదబాధితుల సంఘాన్ని ఏర్పాటు చేశారు వరదబాధితుల చిక్కులను శ్రీయుతులు ఇంటి కృష్ణారావు, పి పి సుబ్బయ్య, పి రామకృష్ణయ్య, పి రామబాధం తదితరులు వివరించారు సంఘం వివరాలు: అధ్యక్షుడు—శ్రీ అరవభూమి రామచంద్రారెడ్డి కార్యదర్శులు శ్రీయుతులు ఇంటి కృష్ణారావు, యల్లపిరి రామకృష్ణారెడ్డిగారలు కార్యవర్గసభ్యులు-శ్రీయుతులు ఆర్ ఎస్ అంజనేయులు, కిలారి దొర స్వామినాయుడు, కన్నడి మహాదేవయ్య, డి టి పరమానందం ఎస్ ఎ పరాశర్, జే జాటి అచ్చిరెడ్డి ఇ రా జ గో పా ల రెడ్డి జేజాటి సుబ్బయ్య గండవరం శంకరయ్య, ఇరక మునుస్వామి, ఎ. ప్రేమసాగర్, షేక్ ఖాదర్ హుస్సేన్‌గారలు.

శ్రీ మహానంద విజ్ఞప్తి

నెల్లూరుజిల్లా వరద బాధితులకు విరివిగా సహాయపడినందనిగా ప్రజలకు నెల్లూరుజిల్లా భారతసేవక సమాజ్ సమాజేశ్వర్ శ్రీ కె విఠాపాటి మహానంద విజ్ఞప్తి చేస్తున్నారు.

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

[1 వ పుట తరువాయి]

రాసుపోను మొత్తం 48 పాట్లు తిరుగుతాయి

(14) విజయవాడ - ఏలూరు గన్నవరం రేలుబ్రోలు, మచిలీపట్నం జంక్షన్ మీదుగా మార్గం పొడవు 41 మైళ్ళు బస్సులు రు. రాకూ పోకూ 18 పాట్లు తిరుగుతాయి.

(15) విజయవాడ-మచిలీపట్నం గన్నవరం రేలుబ్రోలు మచిలీపట్నం జంక్షన్ మీదుగా మార్గం పొడవు 41 మైళ్ళు బస్సులు రు. రాకూ పోకూ 18 పాట్లు తిరుగుతాయి.

(16) మచిలీపట్నం-మచిలీపట్నం జంక్షన్ మార్గం పొడవు 14 మైళ్ళు. బస్సు 1 రోజూ 12 పాట్లు తిరుగుతుంది

(17) మచిలీపట్నం-మచిలీపట్నం నుడివాడ, మచిలీపట్నం జంక్షన్ మీదుగా మార్గం పొడవు 61 మైళ్ళు బస్సులు 6 రోజూ 12 పాట్లు తిరుగుతాయి.

చౌక అంగళ్లు రెటింపు చేస్తారు

ఐచ్ఛే బియ్యాన్ని సగానికి తగ్గించే సూచన

మద్రాసు, నవంబరు 18 ప్రస్తుతం మద్రాసు రాష్ట్రంలో ఉంటే 500 చౌక ధర అంగళ్ళకు అదనాలు 25 వ తేదీనుంచి యిదివరకు ఉన్న బియ్యం అంగళ్ళవరకు మళ్ళీ పెంచి కాటన్నిటి లోను యిచ్చు దు మని కి 2 పళ్ళ చొప్పున పరభరా చేస్తున్న బియ్యాను ఒక పడికి తగ్గించి మరోపడి గోధుమ యిచ్చే ఏర్పాటును ప్రభుత్వం అమలు పరుచదలచి ఉన్నదిఈ ఏర్పాటువల్ల చౌక అంగళ్ళ సంఖ్య పెరిగినమా బియ్యం పరభరా సగానికి తగ్గించిన కారణాన బియ్యం విక్రయం మాత్రం పనుకటి పరిమాణంలోనే ఉంటుంది ఈ అంగళ్ళలో బియ్యం విక్రయాన్ని తగ్గించ వ క భా గా ని కి బదులు కొత్త ఆ కి న కొ ం డు మ ను కొనేలోపుమాత్రం నిర్బంధ కొదని అధికారులు తెలుపుతున్నారు

దాక్షిణాత్యులు తమ ఆహార అలవాటును కొంత మార్చుకోవటానికి చౌకగా లభించే అంగళ్లలో పరభరాచేసే గోధుమ పాయస్య జనులకు ఎక్కువ ధరలు యిచ్చుకోలేని వారికి ఉపయోగపడగలదని వ్యవసాయమంత్రి శ్రీయుత ధర్మవత్సలం అభిప్రాయం తెలిపారు అయితే గోధుమలను విధిగా కొనాలనే నిర్బంధం లేదని లూ అంగళ్ళలోయిచ్చు పరభ రెండు పక్షి బియ్యంకొన్న పరభరయిపుడు పడి బియ్యమును పడి గోధుమ కొనవలసి యిచ్చవలసిన పరభ తక్కువగా మాత్రం ఉంటుందని దాని వల్ల ఖర్చు కలుగనపని మంత్రి అన్నారు

చౌక ధర అంగళ్ళు కొత్త పంటలు కోతపడేవ్ శీఘ్రతరపరచు మాత్రమే గాక ఆ పైనకూడా కొంతకాలంవరకు ఉంచవలసిన అవసరం ఉంటేలాగున కన్పిస్తోందని అందుకు కావలసిన బియ్యము ప్రభుత్వం బాహువ్యవహారాన్నాయి పండించే పంటా పంటలలోనుంచి సేకరింపవలసి ఉన్నారనికూడా ఆయన తెలియ చేశారు

ట్యునీషియా కు అయుధాలు. డల్లెస్‌తో పిసే చర్చలు

పారిస్ నవంబరు 18 ట్యునీషియా అమెరికా, బ్రిటనులు పంపే ఆయుధాలవల్ల కలిగే ప్రమాదాన్ని పరిమితంచేసే విషయమై అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్‌తో మాట్లాడతానని ఈ ఆయుధాల పంపడంవల్ల ఫ్రెంచి ప్రభుత్వానికి కలిగిన అందోళనను తెలియచేస్తానని ఫ్రెంచి విదేశాంగమంత్రి పినే తెలిపారు పనుకటి సమావేశంలో పాల్గొనడానికి తాయన నిన్న రాత్రి ఇక్కడినుండి న్యూయార్కుకు బయలుదేరుతూ ఈ విషయం తెలిపారు ఐతే అట్లాంటిక్ కూటమి బలపడడం కూడా ముఖ్యమేనని ఆల్జీరియా విషయంలో తమకు అమెరికా సహాయం పూర్తిగాఉన్నదనీ అన్నారు

ట్యునీషియాకు అమెరికా, బ్రిటన్‌లు ఆయుధాలు పంపినందుకు నిరసనగా జరిగిన ప్రదర్శనలవల్ల ఈ నగరంలోని అమెరికా, బ్రిటిష్ రాయబార కార్యాలయాలవద్ద పోలీసుల కాపలా పెట్టారు

కుంచవరం గ్రామ పంచాయతి

తెనాలి, నవ బరు 15: తెనాలి తాలూకా కుంచవరం గ్రామపంచాయతీకి శ్రీ యు తు ల ల పిలుపు పీతారామశాస్త్రి, పేమూరు సదాశివశాస్త్రి, వేదాంతం లక్ష్మీనారాయణ, కమతం కోటయ్య, దండా కోటయ్య శ్రీధర దక్షిణామూర్తిగారలు ఎన్నికైనారు

యలమంచిలి

ఈ గ్రామంలో ఇటీవల జరిగిన సహకార సప్తాహోత్సవాల సందర్భంలో చివరిరోజున శ్రీ జి శ్రీహరి అధ్యక్షతన సభ జరిగింది వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు పంచిపెట్టారు శ్రీ ఆర్ జి విశ్వనాథ అయ్యగారు కనూరి కుమారి పాటకచేరి చేసింది విజయ ధియేటర్ వారు నాటకం ప్రదర్శించారు.

వ్యక్తి దూషణలు: రాజకీయాలు

హాస్యరసంలో పనికిరావు

కైకలూరు, నవంబరు 18: వ్యక్తిగతంగా ఎవరినీ కొప్పించకుండా, కూటుకపరం లేకుండా, రాజకీయాలలో సంబంధంపెట్టుకుంటూ పోటీంచినప్పుడే హాస్యరసపరళ రాణిస్తుందని శ్రీ మాచిరాజు సీతాపతిరావు హాస్యరసం గురించి ప్రసంగిస్తూ అన్నారు శ్రీ జి శ్రీరాములు అధ్యక్షత వహించారు.

హాస్యాభినయం ప్రదర్శన జరిగిన తరువాత శ్రీ సీతాపతిరావు మాట్లాడుతూ నవరసాలలో హాస్యరసానికే కాదు ప్రాముఖ్యమిస్తామని చెప్పారు విశేష విజ్ఞానాలు మేళవిస్తూ జీవితోపాధ్యాయ కావటానికి లాంగనని హాస్యమే నిజమైన హాస్యమని, కడుపుబ్బ నవ్వించడం కూడా దాని ముఖ్య ఉద్దేశాలని తెలిపారు.

హాస్య ప్రదర్శనలకు విద్యార్థులు ప్రోత్సహించాలని అధ్యాపకులు కోరారు.

సాగు పద్ధతులు అభివృద్ధి చేసుకోవాలి

రైతులకు వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు సలహా

పామర్రు, నవంబరు 15: వ్యవసాయ పరిశోధనా కేంద్ర అవరణలో రైతు దినోత్సవాన్ని జిల్లాకలెక్టరు శ్రీ ఎ కృష్ణస్వామి మొన్న ప్రారంభించారు శ్రీ ఎ వి పార్థసారథి స్వాగతమిస్తూ ఇప్పటికి 19 రకాల మేలురకం వరి విత్తనాలను ఈ కేంద్రంలో కనుగొన గలిగారని జిల్లాలో వరి సాగయ్యే 6 లక్షల ఎకరాలలో 5 లక్షల ఎకరాలలో ఇక్కడ నిశ్చయించిన విత్తనాలను వాడుతున్నారని తెలిపారు.

శ్రీ కృష్ణస్వామి ప్రారంభించేస్తూ వ్యవసాయదారుల కష్టాలను, పనుపన్నులను, ఎదుర్కొంటేందుకు తమవంతుగా ఆలోచించాలని కోరారు విత్తనాలు మందుగానే పల్లి ఏ ప్రాంతంలో నే కోరకలు పూర్తిచేసినట్లయితే చాలినంత నీరు పుంటుందని సూచించారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ యం జి కనకరాయుడు మాట్లాడుతూ సాగు పద్ధతులు అభివృద్ధి చేసుకోవాలన్నారు శ్రీ కె సుబ్బరాయుడు ప్రసంగిస్తూ రైతులు తమ కార్యకలాపాలను వ్యవసాయశాఖ వారితో పనుపరచుకోవాలని విజ్ఞప్తిచేశారు.

వివిధ రకాల విత్తనాలు, కూరగాయల పండ్లమొక్కల ప్రదర్శనాన్ని విస్తరణ కేంద్రం ఉద్యోగులు ఏర్పాటుచేశారు.

వాణిజ్య పంటల ఉత్పత్తి

దారుల మహాసభ

గుంటూరు, నవంబరు 15: గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల సంఘ కార్యవర్గం సమావేశం నిన్న శ్రీ పరుచూరి వీరయ్య అధ్యక్షతన జరిగింది.

గుంటూరులో డి సెంబరు ఆఖరు వారంలో ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పంటల ఉత్పత్తిదారుల మహాసభను జరపాలని నిర్ణయిస్తూ, మహాసభకు శ్రీ రంగా, శ్రీ కట్టూరి వెంకటయ్య, శ్రీ కంచుల పిచులరెడ్డి, శ్రీ యం వెంకటరెడ్డి, శ్రీ గాతు లక్ష్మన్న ప్రభృతులను ఆహ్వానించాలని తీర్మానించారు

మహాసభను భారీయెత్తున జరపడానికి తన ఏర్పాట్లు చేసేందుకుగాను శ్రీ పరుచూరి వీరయ్యను ఆహ్వానసంఘ అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

మదరాసు వార్తలు

"రేపటినుండి ఇచ్చేదిగా పుంజారి నిద్రయ" అని ఉపరాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పారు ఉపరాష్ట్రపతి గత శుక్రవారం రేపాంపేటలోని ఎస్ ఐ ఇ టి స్త్రీల కళాశాల ప్రథమ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించి కళాశాల విద్యార్థినులను అభినందించారు రేపల్లో స్త్రీల విద్యా ఎన్ని కళాశాలలే ఏర్పడే పాదకాలం వుందన్నారు. ఉత్సవానికి సభకర్తృత్వం శ్రీ పి వి రాజమన్నారు, డా! ఎ లక్ష్మణస్వామి మొదలియార్, ఆర్కాటు రామదాసుడుకూడా పాల్గొన్నారు ఎరిపాలజానుండలి అధ్యక్షుడు శ్రీ బక్షీర్ అహమ్మద్ పయ్యిద్ 1955 నుండి కళాశాల అభివృద్ధిని వివరించారు.

* * *

టాగోర్ శిక్షణకళాశాల ప్రథమ వార్షికోత్సవం నిన్న జార్జిటౌన్‌లో సభాపతి డాక్టరు యం కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. శ్రీ యం ఇళ్ళపి కుమార్ స్వాగతం చెప్పారు. అల్లాంటి సంఘాలవల్ల విద్యార్థులు ఒక తోట కలిసి ఒకరి నొకరిని తెలుసుకొనటానికి వీలు అవుతుందని చెప్పారు. శ్రీ ఎ సాగర్ వార్షిక నివేదికను అందజేశారు సినిమాకార శ్రీమతి కాంతకుమారి పోటీలలో గెలుపొందినవారికి బహుమతులను పంచారు

* * *

కార్మికులు సహకారభావంతో జీవనోపాయమును దృష్టిలో పెట్టుకొని శ్రద్ధగా పనిచేయాలని సుందరం పాలిటెక్నిక్ కాలేజింగ్ ప్రిన్సిపాలు శ్రీ టి ఎస్ సంతానం చెప్పారు. ఉత్పత్తి అధికమైనేగాని జీవం పరిణామ సంభావాలో అభివృద్ధిలోకాలదన్నారు శ్రీ సుందరం ఇటీవల నేపిడిలలో పర్యటించి వచ్చారు అతిథిగా సంఘం వారికొగారు కార్యక్రమం కొనసాగించారు.

నెహ్రూ జన్మ దినోత్సవం

వాడవాడలా వేడుకలు

అనంతపురం, నవంబరు 15: ప్రధాని శ్రీ నెహ్రూ జన్మదిన వేడుకలు, జాతీయ కాలం దినోత్సవాన్ని పురస్కరించుకుని నిన్న వివిధ కార్యక్రమాలతో ప్రజలు వేడుకలు జరుపుకున్నారు. ప్రముఖులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి కాలుకు గౌరవం చేశారు.

ఈ సందర్భంలో శ్రీ కొత్త ప్రభాకర్ పాఠశాలలు కాలేజీలకు ఉదయం పురపాలక సంఘం కార్యాలయంవద్ద సమావేశమయ్యారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎం సుబ్బయ్య పెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పిల్లలు ఊరేగింపుగా కారదా విద్యాలయం వరకూ వెళ్ళారు. అక్కడ ఒక సమావేశం జాతీయపతాకాన్ని ఎగురవేసింది పాయంత్రం మాజీ కలెక్టరు శ్రీ వి జాగన్నాథ అధ్యక్షతన సభ జరిగింది. తలుపుల ప్రముఖులు శ్రీ నెహ్రూ జాయకత్వాన దేశం పురోగతి చెందిన అభివృద్ధిని వివరించారు అన్ని దేవాలయాలలోనూ పూజలు జరిగాయి ఈ పటాన మహాపురంలోని పోసనపల్లి గ్రామంలో మాతకంగా నిర్మించిన పాఠశాల భవనానికి జిల్లా కలెక్టరు శ్రీ వి. ఎస్ జయసింహ ప్రత్యేకోత్సవం జరిపారు. గ్రామస్థుల ప్రధాని చిత్రపటాన్ని, మహాత్ముని చిత్రపటాన్ని మంగళవాద్యాలతో ఊరేగించారు.

విజయవాడ

పూర్వాదంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో పురపాలక సంఘ ప్రత్యేకాధికారి శ్రీ వై సురిరెడ్డి అధ్యక్షతన ఉత్సవం జరిగింది. శ్రీ నెహ్రూపై దీర్ఘ ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థనలు చేశారు, అతిథులకు పుల పుష్పాలు, బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు పెద్దలకు కార్యక్రమ నిర్వహణకు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తోడ్పడ్డారు

గుంటూరు

నగరంపాలెం కస్తూరిబా హైస్కూల మాధ్యమిక పాఠశాలలో పిల్లలకు అటల పోటీలు పెట్టారు. పాయంత్రం శ్రీ పి లక్ష్మీపతిరావు అధ్యక్షతను సభజరిగింది ప్రముఖులు శ్రీ నెహ్రూగారి జీవితంలో పలాను వివరించారు అటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచి పెట్టారు.

తుని

శ్రీ ఎస్ ఆర్ ఉన్నత పాఠశాలలో శ్రీ డి. వి అప్పలరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, విద్యార్థి సైనికదళం, బాలచెదరాలు పనుర్వించిన పందనం స్వీకరించారు. తదుపరి జరిగిన సభలో ఆయన ఉత్సవ ప్రాముఖ్యాన్ని వివరించి, విద్యార్థులంతా శ్రీ నెహ్రూను ఆదర్శంగా ఉంచుకుని ఆయనకలలు జీవనేక చేయటానికి పూనుకోవాలని పలహా చెప్పారు ఉత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తాము రచించిన గేయాలను, పద్యాలను గానంచేశారు. సభాధ్యక్షుడు విద్యార్థుల ఆటల పోటీలను ప్రారంభించి, పాఠశాల పత్రికను ఆవిష్కరించారు. శ్రీ పి వెంకటరత్నం పందనసమర్పణం చేశారు.

భీమవరం

పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ప్రథమశ్రేణి మేజస్ట్రేట్ శ్రీ వి దశరథరామారెడ్డి అధ్యక్షతన వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు పటంలోని వివిధప్రాథమిక పాఠశాలల విద్యార్థులు, మహిళాసంఘ సభ్యురాండ్రు ఈ కార్యక్రమాలలోపాల్గొని బహుమతులు పొందారు. కమారి వి. మంగళాయారు కుమారి, కె కళ్యాణి భరతనాట్యం ప్రదర్శించి ప్రత్యేక బహుమానా

చలన చిత్రాలకు ప్రభుత్వ బహుమతి

నిబంధనల ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16 : కళల చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు ఇచ్చే సందర్భంలో పాటించవలసిన నిబంధనలను కేంద్రప్రభుత్వం ప్రచురించింది

ప్రదర్శనానుమతి పొందిన కథాత్మక చిత్రాలు, డాక్యుమెంటరీ చిత్రాలు, బాలల చిత్రాలు పోటీలో పాల్గొనవచ్చును.

కథాత్మక చిత్రాల విషయాన్ని మొదట బొంబాయి కలకత్తా మద్రాసు ప్రాంతీయ సంఘాలు నిర్ణయిస్తాయి తరువాత, యీ నిర్ణయాలను కేంద్ర సంఘం పరిశీలిస్తుంది. డాక్యుమెంటరీ బాలల చిత్రాలను కేంద్రసంఘమే పరిశీలిస్తుంది.

కేంద్ర సంఘంలో 12 మందినీ, ప్రాంతీయ సంఘాలలో కి మందినీ సభ్యులుగా ప్రభుత్వం నియమిస్తుంది.

చిత్రాల సాంకేతిక ప్రమాణం, దర్శకత్వ ప్రతిభ, కథను చిత్రీకరించిన రీతి — యీ విషయాలు నిర్ణయించేందుకు కళల చిత్ర పరిశ్రమ ప్రతినిధులనుంచి మనుగుపేసి వ్యక్తులను ఎన్నుకుంటారు. ప్రతి ప్రాంతీయ సంఘంలోనూ, కేంద్ర సంఘంలోనూ మూడు యీలాటి ప్రతినిధులు ముగ్గురేసి ఉంటారు.

ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిన మీమట పాంస్కృతిక, సాహిత్య కళారంగాలలో ప్రముఖులైన నలుగురు వ్యక్తులను ఎన్నుకొని, అన్ని సంఘాలలోనూ అయిమిస్తారు.

ఉన్నత సాంకేతిక ప్రమాణాలు పాంస్కృతికమైన విలువకలిగి ప్రయోగాత్మకంగా ఉండే నవలచిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించిన యీ ప్రభుత్వ బహుమతి ప్రదాన కార్యక్రమాన్ని 1954 లో ప్రారంభించారు

ఏటా ఉత్తమ కథాత్మక చిత్రానికీ డాక్యుమెంటరీ చిత్రానికీ రాష్ట్రపతి సువర్ణపతకం ఇస్తారు ఆయా భారతీయ భాషలలో తయారైన ఉత్తమ కథాత్మక చిత్రాలకు రాష్ట్రపతి రజత పతకం ఇస్తారు. బాలలకోసం తీసిన చిత్రానికి సువర్ణపతకం ఇస్తారు

ద్వితీయ, తృతీయ స్థానం పొందే చిత్రాలకుకూడా ప్రశంసాపత్రాలు బహూకరిస్తారు.

1957 లో ప్రదర్శనానుమతి పొందిన చిత్రాలలో ఉత్తమ చిత్రాలుగా నిర్ణయించినవాటికి 1958 మార్చిలో బహుమతులు ఇస్తారు.

లఘు పరిశ్రమదార్లకు పరపతి సౌకర్యాలు

ఆంధ్రకు రు 5½ లక్షలు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, నవంబరు 17 : లఘు పరిశ్రమదార్లకు ఋణసౌకర్యాలు కల్పించడానికి, కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు, ఒకటిన్నరకోట్ల రూపాయలకు పైగా ఆర్థికసహాయం మంజూరుచేసింది.

ఈ మొత్తాన్ని, వర్తమాన ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమల ప్రభుత్వ సహాయ చట్టంకింద పంపిణీచేశారు.

ఈ చట్టంకింద, లఘు పారిశ్రామికులకు అప్పులిచ్చే నిబంధనలను, రాష్ట్రప్రభుత్వాలు సడలించాయి.

లఘు పారిశ్రామికులకు వ్యక్తిగత హామీమీద రూ 1000 వరకూనూ, ఒకటికంటే ఎక్కువమంది వ్యక్తుల హామీమీద రూ 5 వేల వరకూనూ అప్పు లభిస్తుంది

రు. 50 వేల వరకూ మొత్తానికి పడే లేటు తల కొరకికి 3 శాతం మాత్రమే ఉంటుంది. సహకార సంఘాలకు రెండున్నర శాతం ఇస్తారు.

1956-57 సంవత్సరంలో కేంద్రం, రాష్ట్రాలకు యీవిషయంలో ఒకటిన్నర కోటి రూపాయలు సహాయం చేసింది

ఇపుడు మంజూరుచేసిన మొత్తంలో ఆంధ్రకు అయిదున్నర లక్షల రూపాయల సహాయం లభిస్తుంది.

రిజర్వు బ్యాంకుతో సంప్రదించి, స్టేటు బ్యాంకు, తొమ్మిది ప్రాంతాలలో, లఘు పరిశ్రమదార్లకు ఋణాలివ్వడానికి సమూహ కార్యక్రమం ప్రారంభించింది. ఈ తొమ్మిదింటిలో విజయవాడ కూడా ఉంది. ఈ కార్యక్రమం కింద, లఘు పరిశ్రమదార్లకు పరపతి సౌకర్యాలు కల్పించడంలో, ప్రభుత్వం, ప్రభుత్వ ఆర్థిక సహాయ సంఘాలు, స్టేటు బ్యాంకు, సహకార బ్యాంకులు, ఇతర ప్రాంతీయ వ్యాపార బ్యాంకింగు సంస్థలు కలిసి పనిచేస్తాయి

కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు విరాళాలు

అలహాబాదు, నవంబరు 16: దీర్ఘకాల అనుభవం గడించిన కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు విరాళాలు ఇవ్వాలనే ప్రతిపాదనను, వచ్చే విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయసంఘ సమావేశంలో ప్రతిపాదిస్తానని ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ కె డి దేశ్‌ముఖ్ తెలియజేశారు.

మూడు విశ్వవిద్యాలయాల శతవార్షికోత్సవాలలో ఒక్కొక్కదానికి కోటి రూపాయల తొప్పున విరాళం ఇస్తానని ఈ సహాయసంఘం వాగ్దానం చేసిందనీ ఇదేవిధంగా ఇతర విశ్వవిద్యాలయాలకు కూడా సహాయం చేయవచ్చునని అలహాబాదు విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ దేశముఖ్ కూడా తెలిపారు.

ప్రపంచ కార్మిక సంస్థ సమావేశం

చాంగ్ ప్రతినిధి రాకకు రష్యా నిరసన

న్యూఢిల్లీ, నవంబర్ 16 : అంతర్జాతీయ కార్మిక సంస్థకు చెందిన కాలు గవ ఆసియా ప్రాంతీయ సమావేశంలో చాంగ్ కైషేక్ ప్రతినిధులు, వారి సలహాదారులు పాల్గొంటున్నందుకు రష్యా ప్రతినిధివర్గం నిరసన తెలియజేసింది

ప్రపంచంలో 88 దేశాలు గుర్తించిన కమ్యూనిస్టుచైనాకు, యీ సమావేశంలో ప్రాతినిధ్యం లేకపోవటం పరిహాసకరమైనదని, సమావేశం అధ్యక్షుడికి వ్రాసిన లేఖలో రష్యా ప్రతినిధివర్గం పేర్కొన్నది సోవియట్ వార్తాసంస్థ టాస్, యీ లేఖను విడుదలచేసింది

తమ నిరసనను, ప్రతినిధుల అర్హతలను పరిశీలించే సంఘానికి పంపాలని సూచా, యీ ప్రతినిధివర్గం కోరింది

కోమింటాంగ్ చైనా ప్రభుత్వాన్ని కమ్యూనిస్టుచైనా ప్రతినిధులకు యివ్వాలనికోరుతూ, భారతదేశం అప్పటికే ఒక తీర్మానాన్ని దాఖలుచేసింది

పశ్చిమ బొఖారో బొగ్గుగని కార్మికుల సమ్మె

ధూరియా నవంబరు 16: పశ్చిమ బొఖారో బొగ్గుగనిలో పనిచేస్తున్న బాబాపు రెండువేలమంది కార్మికులు, గత మంగళవారంనుంచి సమ్మెచేస్తున్న కారణంగా, త్రవ్వకపు పని పూర్తిగా నిలిచిపోయిందని యిక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

కేడీ యూనియన్ కాంగ్రెసు గని కార్మికుల సమాఖ్య అధ్వర్యంలో ఈ సమ్మె జరుగుతున్నది అయితే సమర్థనాన్ లాంటి ప్రధాన శాఖలుమాత్రం పని సాగిస్తూనే ఉన్నాయి ఈ గనిలో నెలకు 80 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతున్నది

జేజీభాయ్ సూచనల మేరకు జీతాల స్కేళ్ళను నిర్ణయించాలని కోరుతూ, కార్మికులు సమ్మె సాగిస్తున్నారు.

ఆహారదినుసులను వృధా చేయకండి

నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 17: ఆహార దినుసులను అనవసరంగా వృధాచేయవద్దనీ దేశంలో చాలామంది ప్రజలు తిండిలేక అల్లాడుతున్న సమయంలో ఆహారపదార్థాలను వృధాచేయడం నేరమనీ విశ్వయాత్రకు యోగాశ్రమం వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ ప్రధాని నెహ్రూ అన్నారు

బిడే ప్రజలు తమ అవసరాలను తగించుకోవాలని తమభావం కాదనీ, ప్రస్తుత భిన్నవ్యక్తి పరిస్థితులలో దృష్ట్యా ఆహార పదార్థాలను వృధాగా పాడుచేయకూడదనీ అన్నారు.

దేశంలో ఇప్పుడు తగినంతగా ఆహారధాన్యాలు లేవు. భవిష్యద్వనవరాలనుకూడా దృష్టిలో ఉంచుకోవాలి కొన్నిప్రాంతాలలో వరదలు వర్షలేమి మొదలైన కారణాలవల్ల ఆహారధాన్యాల లోటు ఏర్పడింది అందువల్ల పొద్యమైనంతవరకూ ఆహారపదార్థాలను నిలవచేసికోవలసి ఉంది విదాహాలు, విందులు, ఉత్సవాలు మొదలైన చోట్లా, హోటళ్లలోను జరిగే ఆహార పదార్థం వృధాఅవుతోంది. దీనిని అరికట్టాలి, ప్రస్తుత పరిస్థితుల ఆందోళన చెందవలసిన అవసరంలేదు కాని జాగ్రత్తగా ఉండాలి కొంతమంది అతిగా తింటున్నారు. అలా తినడంవల్ల వారికే కాక, దేశానికికూడా హానికలుగుతోంది పరిస్థితులనుబట్టి మన ఆచారాలు, సంప్రదాయాలు మార్చుకోవాలి భోజనం అలవాట్లనుకూడా కొంత మార్చుకోవాలి" అన్నారు శ్రీ నెహ్రూ

ఈ సభకు శ్రీ జయప్రకాశ్ నారాయణ అధ్యక్షత వహించారు పాఠశాలల్లోను, కళాశాలల్లోను విద్యార్థులకు యోగాభ్యాసం నేర్పాలనీ, ప్రజలలో కూడా దీనిని ప్రచారంచేయాలనీ శ్రీ జయప్రకాశ్ అన్నారు

భారత సైన్యం కృషికి సమితి సేనాని ప్రశంస

యునిట్లస్ బాల్, నవంబరు 16 నాటో, ఇజ్రేల్ పరిహద్దులో ఒక సంవత్సరంపాటు భారతసైన్యంచేసిన కృషిని సమితి సర్వసేనాని శ్రీ బర్న్స్ ప్రశంసించారు. ఈ సైన్యం కొలాసు మూడవ దళం భారతదేశానికి వెళ్లే సందర్భంలో ప్రదర్శన చేసింది భారత పటాలంలోని కొన్ని దళాలు ఇంకా ఈ పరిహద్దులో కాపలా ఉంటాయి

ఈ దళం అత్యద్భుతంగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిందనీ, యీ దళం విషయంలో మొదట్లో తమకున్న విశ్వాసం కంటే రోజూ అధికమైందనీ ఎంతో హుందాతనంతో వ్యవహరించి, స్థానికప్రజలతో మైత్రి నలభరచుకొని ఇతర సైన్యాలకు మార్గదర్శకమైందనీ అన్నారు.

ఫీల్డ్ మార్షల్ మాంట్‌గమరీ ఉద్యోగ విరమణ

లండన్, నవంబరు 16 ఉత్తర అట్లాంటిక్ సంధి రాజ్యాల ఉపసర్వసైన్యాధ్యక్షుడు ఫీల్డ్‌మార్షల్ వైకౌంట్ మాంట్‌గమరీ వచ్చే ఏడాది సెప్టెంబరులో తన ఉద్యోగం నుంచి రిటైర్ అవుతున్నట్లు తన ఉద్యోగ సైన్యంనుంచి విరమిస్తున్నట్లు తన ప్రకటించారు.



ప్రాంతీయ పారనేక (లోక్ సభాయర్ సేవ)కు ఢిల్లీలోని తుపాకి గురిలో శిక్షణ

ట్యునీషియాకు ఆయుధసరఫరా

అట్లాంటిక్ మండలి చర్చ

పారిస్, నవంబర్ 16 ఉత్తర అట్లాంటిక్ సంధికాజ్యాల మండలి నేడు ఇక్కడ రహస్య సమావేశం జరిపినది ఈ సమావేశంలో బ్రిటన్ అమెరికా, ఫ్రాన్స్ దేశాల ప్రతినిధులు ట్యునీషియాకు బ్రిటన్, అమెరికాలు ఆయుధాలు సరఫరా చేసే విషయంలో తమ ప్రభుత్వాల వైఖరి వివరించారు

అపరిష్కృతంగాఉన్న ఈవివాదం విషయంలో ఒండొరుల అభిప్రాయాలను తమ తమ ప్రభుత్వాలకు తక్కి గంటలలోగా నివేదించడానికి ఆ మూడు దేశాల ప్రతినిధులు అంగీకరించారు

మండలి సమావేశం మూడు గంటల పేపు జరిగినది ఫ్రాన్స్‌కు సంబంధించిన ప్రాంతాల విషయంలో అట్లాంటిక్ సంస్థ ఇతర సభ్యదేశాలు ఇక ముందు తిరిగి స్వతంత్రంగా వ్యవహరించవని ఫ్రాన్స్‌కు తప్పచెప్పడం పాధ్యంకాలేదని ఒక ప్రతినిధి చెప్పారు

అట్లాంటిక్ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ పాల్ హెన్రీ స్పాక్ నేటి సమావేశానికి అధ్యక్షత వహించారు. అట్లాంటిక్ సంధి రాజ్యాలకు సంబంధించిన విషయాలలో సభ్యదేశాల ముందుగా ఒండొంటితో సంప్రతించకుండా వ్యవహరించరాదని శ్రీ స్పాక్ చెప్పారు

పశ్చిమ రాజ్యాల వికసత్వానికి భంగం కలిగించే నిర్ణయం ఏమైనా జరిపేముందు అది సాధ్యమైనంతవరకు ఒండొంటితో సంప్రతింపులు జరపాలని కోరుతూ ఉత్తర అట్లాంటిక్ సంధి రాజ్యాల పార్లమెంటరీ సమావేశం తీర్మానం పీఠగ్రీవంగా తీర్మానించింది ఈ సమావేశంలో ఫ్రెంచి ప్రతినిధివర్గం పాల్గొనలేదు.

ఫ్రెంచి రక్షణమంత్రి విమర్శ

ఆర్లియర్స్, నవంబరు 16 : ట్యునీషియాకు ఆయుధాలు సరఫరాచేసే విషయంలో బ్రిటన్, అమెరికాలు అవలంబించిన వైఖరి అట్లాంటిక్ రాజ్యాల సంధిసంస్థ శైథిల్యానికి భంగకరమైనదని ఫ్రెంచి రక్షణశాఖ మంత్రి శ్రీ జాక్వస్ చాబాన్ డెల్మాస్ తీవ్రంగా విమర్శించారు

'ప్రావదా' సూచన

మాస్కో, నవంబరు 16 : ట్యునీషియాకు బ్రిటన్, అమెరికాలు ఆయుధాలు సరఫరాచేయడం ఉత్తర ఆఫ్రికా నుంచి ఫ్రాన్సును వెడలవడపడానికి ఆ దేశాలు జరిపిన మొదటి తర్యగా ఫ్రెంచి రాజకీయవర్గాలు పరిగణిస్తున్నట్లు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ దినపత్రిక 'ప్రావదా' ప్రకటించినది.

అరబ్‌వర్గాల వ్యాఖ్య

కైయిరో, నవంబరు 16 : ఫ్రాన్సు అధ్యంతరాలు సరఫరా చేయడం బ్రిటన్, అమెరికాలు ట్యునీషియాకు ఆయుధాలు సరఫరాచేయడం గురించి వ్యాఖ్యానిస్తూ ఆఫ్రికా ఖండాన్ని ముఖ్యంగా ఉత్తర ఆఫ్రికాను తమ సుప్పెటలో ఉంచుకోవడానికి ఆ దేశాలు కొత్తగా చేస్తున్న ప్రయత్నం ఇదని ఇక్కడి అరబ్ రాజకీయవర్గాలవారు చెప్పారు

ఉత్తర ఆఫ్రికాలో రష్యా, తటస్థ దేశాల ప్రాబల్యం నిరోధించడానికి పశ్చిమ రాజ్యాలు ట్యునీషియాకు ఆయుధ సరఫరా ప్రారంభించినవని కూడా ఈ వర్గాలవారు చెప్పారు

పంజాబ్ కేసరి లజపతిరాయ్ వర్ధంతి

బొంబాయి నవంబరు 17 పంజాబ్ కేసరి శ్రీ లాలా లజపతిరాయ్ వర్ధంతిని పురస్కరించుకొని ఇక్కడ ఒకబహిరంగ సమావేశం ఏర్పాటైంది

బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ్ లజపతిరాయ్ ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు 29 సంవత్సరాల క్రితం సైమన్ కమీషన్ ను ప్రతిఘటిస్తూ లాహోర్ రైల్వేస్టేషన్ వద్ద, ఒక ప్రదర్శన జరిపినందుకుగాను, ఒక బ్రిటిష్ పోలీసు అధికారి పిరిని లాఠీతో కొట్టగా తన్నులితగిలి శ్రీ లజపతిరాయ్ మరణించారు

బొంబాయి ప్రదేశకాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ కె కె యీ సమావేశానికి అధ్యక్షత వహించారు

ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కేంద్రమంత్రులు శ్రీయుతులు గోవిందవల్లభపంత్ మొరార్జీదేశాయ్ యస్ కె పాటిల్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు యన్ ఢేబర్ ప్రభృతులు సందేశాలు పంపారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన విశ్వవిద్యాలయ యువజనోత్సవాలలో తెలుగు విశ్వవిద్యాలయాలనుంచి పాల్గొన్న మణిపురి నృత్యకళాకారులు

కేంద్ర సెకంటరీ విద్యాసంఘం

రాష్ట్ర విద్యాసంఘాలను పెంచాలని సిఫార్సు

న్యూఢిల్లీ, నవంబరు 16 : ఆంధ్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యస్ ఏ అయ్యంగార్ నీ మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఆర్ ఏ గోపాలస్వామినీ సెకండరీ విద్యాసంఘ సభ్యులుగా భారత ప్రభుత్వం నియమించింది ఆంధ్ర విద్యాశాఖ మాజీ డైరెక్టరు శ్రీ డి యస్ రెడ్డి, పంజాబ్ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఏ సి జోషీలనూ సంఘంలో ఈ ఇద్దరినీ నియమించారు

ఒక దశాబ్దంలో పేలాలి విద్యార్థులకు పరీక్ష జరిపే బాధ్యతను రాష్ట్రవిద్యా సంఘాలనుండి తగ్గించాలనీ అందుకు వీలుగా ఈ సంఘాల అజమాయిషీ ప్రాంతాన్ని తగించే విషయాన్ని పరిశీలించాలని సెకండరీ విద్యా సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది స్కూల్ ఫైనల్, మెట్రిక్యులేషన్ పరీక్షలలో అనేకమంది తప్పడానికి గల కారణాలను పరిశీలించిన నిన్నటి సమావేశంలో ఈ సిఫార్సు చేశారు.

ప్రస్తుత పరీక్షావిధానంలో కాలం సూచించిన సంస్కరణలను ఎలాగవరకూ అమలుజరిగింది పరిశీలించడానికి ఒక కేంద్రంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలనీ, ఈ నియామకం వచ్చేమార్చి నెలాఖరులోగా జరగాలనీ భారతప్రభుత్వానికి వీరు సూచించారు ఈ సంఘంలో ఐదుగురు అధికారులు ఉంటారు. వీరు సెకండరీ విద్యాసంఘం ఆ సంఘం నిస్తరణ కేంద్రాలద్వారా సెకండరీ పాఠశాలలలోని ఉపాధ్యాయులతో పరిశీలన జరుపుతారు దేశం అంతటా నూతన సెకండరీ విద్యావిధానానికి సంబంధించిన అన్ని పథకాలను అమలు చేసేందుకు వీలుగా, ఇప్పటి అభివృద్ధి పథకాలను మరి మూడేండ్లపాటు అమలు చేయాలన్నారు పశలార్థి పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు సాంకేతిక విషయాలలో శిక్షణ, సాధారణ విషయాలను బోధించే ఉపాధ్యాయుల సంఘాలకు సహాయం, పైన్యక్షణను ప్రోత్సాహించడం, శాస్త్రబోధనకు సంబంధించి ఏర్పాట్లుచేయడం, ద్వితీయ ప్రణాళిక ఆఖరువరకూ సెకండరీ పాఠశాలల్లో ప్రయోగాత్మక కేంద్రాలను నిర్వహించడం ఇప్పటిమాదిరిగానే జరగాలని ఈ సంఘం సూచించింది

పశలార్థ పాఠశాలలలో సాంకేతిక విషయాల బోధనకు అవసరమైన పరికరాలను గురించి కూడా ఈ సంఘం పరిశీలించింది ఈ పరికరాలను తయారుచేసే పథకాన్ని రూపొందించేందుకు ఒక సంఘాన్ని నియమించాలని వీరు సిఫార్సు చేశారు

ఈ సంఘం సమావేశానికి భారత ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారు శ్రీ కె జి సయ్యదీన్ అధ్యక్షతవహించారు. తూర్పున ఈ సంఘ అధ్యక్షుడు కూడా ఈ సంఘ ఉపాధ్యక్షు పదవికి శ్రీమతి కాంచనమాలా పీకర్ గ్రీవంగా ఎన్నుకొన్నారు

రుమేనియా: భారతదేశాల మధ్య రాయబారులు

బియన్నా, నవంబర్ 16: రుమేనియా, భారతదేశాలమధ్య రాయబారుల నియామకానికి నిర్ణయం జరిగిందని, బుఖారెస్టు రేడియో నిన్న ప్రకటించింది.

బొంబాయి రాష్ట్ర విభజన

ప్రభుత్వం చర్య తీసుకోకపోతే పోరాటం

బాగల్కోట్, నవంబరు 17 : మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నిర్మాణానికి ప్రభుత్వం చర్య తీసుకోకపోతే పదిమీదపోరాటం సాగిస్తామని సంయుక్త మహారాష్ట్రసమితి, మహాగుజరాత్ జనతా పరిషత్తులు హెచ్చరించాయి.

సమితి, పరిషత్తులమధ్య ఒక ఒప్పందం జరిగిన తరువాత ప్రస్తుత ద్విభాషా రాష్ట్రం విచ్ఛిన్నంకావాలని, ప్రజలు ఆందోళనటం ఆరంభించారని పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, మహారాష్ట్రసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ కాకా కాలేల్కర్ ప్రతిపక్ష నాయకుడు అయిన శ్రీ యస్ యస్ జోషీ తెలియజేశారు దీనిపై భారత ప్రభుత్వం, తీసుకునే చర్యకోసం వేచిచూస్తున్నామన్నారు

ఎక్సైజు సిబ్బందిపై అదుపు

ఎక్కువమంది అధికారులతో మండలాలు ఏర్పాటు

సూరత్, నవంబరు 17 ఎక్సైజు సిబ్బందిని బాగాఅదుపులో ఉంచుటకూ, కేంద్ర ఎక్సైజుశాఖ పాలనా వ్యయాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో, 1958 జనవరినుంచి ఎక్కువమంది అధికారులతో మండలాలు (రేంజీలు) ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది

ఈ మండలం, ఒక డిప్యూటీ సూపరింటెండెంటు ఆజమాయిషీలో పని చేస్తుంది ఇందులో ముగ్గురు ఇన్స్పెక్టర్లు, అయిదుగురు సూపర్వైజర్లు, ఒక సమాస్తా అయిదుగురు సిపాయిలు ఉంటారని, కేంద్ర ఎక్సైజుశాఖ కార్యదర్శి శ్రీ కొరుత్తు పత్రికా విలేఖరులతో చెప్పారు.

గోద్రెజ్ టంబ్లర్ లంగర్ & గుర్తు

కవ్వతాళము

పీటులేని నిర్మాణము త్రుప్పు పట్టకుండుటకు కార్బియమ్ ప్లేటింగ్ తో తీర్చిదిద్దిన ఉక్కు గళ్లెము అమర్చబడింది

అరకమువాటిలోనూ, దరలలోనూ మిక్కిలి ప్రశస్తమైనది దృఢత్వము భద్రత ఎరిమితము



ఉ 3 25 నయా పైసల మాత్రమే (పన్నులు అదనము)

ఎన్నో పైసల ఉ 2 75 నయా పైసలు (పన్నులు అదనము)

ఎక్కువ భద్రతకు

గోద్రెజ్

ఇత్తడి లివర్ కవ్వతాళమును వాడుట జ్ఞాపకముంచుకోండి

గోద్రెజ్ & బాయిస్ మాన్యుఫాక్చరింగ్ కం లిమిటెడ్, స్థాపితము. 1897

శక్తిమంతమైన — సమర్థవంతమైన — అందమైన — మన్నికగల — తక్కువ కిరీటం — ఫైన్ ఫైనెస్ట్

LIFE INSURANCE CORPORATION OF INDIA

ఇది మీకు పూచీ

ఈ "రెండు చేతులు" చిహ్నము మీ జీవిత బీమా పెట్టుబడులు దేశమందలి అత్యుత్కృష్టమైన సంస్థ—భారత ప్రభుత్వము చేత కాపాడబడుచున్నవని ప్రత్యక్ష పూచీ అయున్నది అది మీ అగత్యతల వల్ల మీ శ్రద్ధలకు నమ్మిక కూడ అయున్నది చెల్లింపుల సమయము వచ్చినప్పుడు, మీ క్లెయిమ్ మొత్తములను సామర్థ్యంగా తక్షణం మేము పరిష్కరింతుమని మీరు నమ్మిక గలిగి యుండవచ్చును.

ఈ చిహ్నము ఒక పూచీ—మరియు ఒక హామీ.

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

సెంట్రల్ ఆఫీస్ "జీవన్ కేంద్ర", చర్చిగేట్ రిక్లమేషన్ బొంబాయి 1.

Life Insurance Corporation of India

జోనల్ ఆఫీసులు: బొంబాయి న్యూఢిల్లీ కలకత్తా మద్రాసు కాన్పూరు.

డివిజనల్ మరియు బ్రాంచి ఆఫీసులు భారతదేశమంతటా గలవు.

AIP/LIC 8

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd by S. Radha Krishna, at The Andhra Patrika Press, 4-4-7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambha Murti.